


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 10-05-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 199 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# 'జగనన్నకు చెబుదాం' ప్రారంభం

- ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల వద్దకే ముఖ్యమంత్రి
- ప్రజలకు సేవ చేసేందుకే సేవకుడిగా వచ్చాను
- ఏపీ ప్రభుత్వం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం
- 1902 నంబర్ ద్వారా సమస్యలపై ఫిర్యాదు చేయొచ్చు






అమరావతి, (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రజలకు మరింతగా చేరువయ్యేలా 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి ఈ టోల్ ఫ్రీ నంబర్‌ను ప్రారంభించారు. 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం కోసం ప్రత్యేకంగా 1902 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సంతృప్త స్థాయిలో వినతుల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు నిర్ణీత గడువులోగా నాణ్యమైన ప్రభుత్వ సేవలందించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నాలుగేళ్లలో రాష్ట్రంలో లంచాలకు, వివక్షకు తావు లేకుండా పథకాల అమలు చేస్తున్నామన్నారు జగన్. స్పందన ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నామని.. ఆ తర్వాత ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ పరిపాలనలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని.. ప్రజలకు పాలన మరింత చేరువయ్యే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం వెతికే దిశగా పాలన సాగుతోందన్నారు. గత ప్రభుత్వ పాలనలో లంచాలు, వివక్ష ఉండేదని.. ప్రతీ మంచి పనికి కూడా మాకు ఎంతిస్తారనే గుణం టీడీపీది అని విమర్శించారు. టీడీపీ హయాంలో ఇళ్ల పట్టాలు ఇచ్చిన దాఖలాలు కూడా లేవని.. తమ పార్టీకి చెందిన వ్యక్తులకు మాత్రమే సంక్షేమ పథకాలు ఇచ్చే వారన్నారు. తన సుధీర్ఘ పాదయాత్రలో ప్రజల సమస్యలను గమనించానని.. పార్టీలకు అతీతంగా ప్రజలకు పథకాలు అందాలన్నదే లక్ష్యమన్నారు. వ్యవస్థలో మార్పు తీసుకొచ్చేందుకు 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. టోల్ ఫ్రీ నెంబర్-1902కు కాల్ చేస్తే ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి ఇది మంచి వేదిక అవుతుందని..

తరువాయి 2లో..

# మీ అందరి కల నా కల

## కర్ణాటక ప్రజలకు మోడీ లేఖ



న్యూఢిల్లీ : కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ రోడ్ షోలు, బహిరంగ సభలతో హోరెత్తించారు. అయితే రేపు జరగబోయే ఎన్నికలకు ఒకరోజు ముందు మంగళవారం మోడీ కర్ణాటక రాష్ట్ర ప్రజలకు బహిరంగ లేఖ విడుదల చేశారు. 'కర్ణాటకలో గడచిన 38 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న పార్టీ మరోసారి అధికారాన్ని చేజిక్కించుకోలేదు. ఈ చరిత్రను తిరగరాసేందుకు కర్ణాటక ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అక్కడ వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు గెలుపే లక్ష్యంగా పెట్టుకుంది. మీరు ఎల్లప్పుడూ నాపై ప్రేమ, ఆప్యాయతల్ని చూపించారు. ఇది నాకు దైవిక ఆశీర్వాదంగా అనిపిస్తుంది' అని మోడీ తన లేఖలో పేర్కొన్నారు. 'మా 'ఆజాదీ కా అమృత్ కాల్'లో భారతీయులమైన మనం మన ప్రియమైన దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ లక్ష్యానికి కర్ణాటక నాయకత్వం వహించడానికి ఆసక్తిగా ఉంది. ప్రపంచంలో భారతదేశం ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. మొదటి మూడుస్థానాలకు చేరుకోవడమే మా తదుపరి లక్ష్యం. కర్ణాటక వేగంగా

తరువాయి 2లో..

## రష్యా ప్రయోగించిన 15 క్రూయిజ్ మిస్సైళ్లను కూల్చేశాం : ఉక్రెయిన్

కీవ్: రష్యా సంధించిన 15 క్రూయిజ్ మిస్సైళ్ల ను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ వెల్లడించింది. రాజధాని కీవ్‌ను టార్గెట్ చేస్తూ రష్యా ఆ క్షిపణులను వదలినట్లు తెలుస్తోంది. తమ దేశానికి చెందిన వైమానిక దళం ఆ మిస్సైళ్లను కూల్చినట్లు ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. ఈ అటాక్‌లో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. కీవ్‌కు చెందిన సీనియర్ మిలిటరీ అధికారి షెరియే పాప్కో ఈ విషయాన్ని చెప్పారు. కాస్పియన్ సముద్ర ప్రాంతం నుంచి నాలుగు బాంబర్ విమానాల ద్వారా ఆ క్షిపణులను రష్యా ప్రయోగించినట్లు ఉక్రెయిన్ అధికారి తెలిపారు. భారీ స్థాయిలో రష్యా తన డ్రోన్లను లాంచ్ చేసినట్లు ఉక్రెయిన్ ఆరోపించింది. ఉప్పెనలా వచ్చిన డ్రోన్లు, మిస్సైళ్ల వల్ల ఒకరు మృతిచెందారు. మరో అయిదుగురు గాయపడ్డారు. రష్యా విక్టరీ డే సెలబ్రేట్ చేసుకోవడానికి కొన్ని గంటల ముందే ఈ మిస్సైల్ అటాక్ జరిగినట్లు చెబుతున్నారు.

## జిల్లాలో 45 మందికి కారుణ్య నియామకాలు అందజేసిన కలెక్టర్ డా ఎ మల్లికార్జున



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ప్రభుత్వ ఉద్యోగులు నిజాయితీగా, నిస్వార్థంగా అంకితభావంతో ప్రజలకు సేవలందించాలని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ఉత్తర్వులను కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అభ్యర్థులకు అందజేశారు. విశాఖపట్నం జిల్లాలో 40 మంది జూనియర్ అసిస్టెంట్లు, 5 ఆఫీస్ సబార్డినేట్లు మొత్తం 45 పోస్టులను కారుణ్య నియామకం కింద చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు

తరువాయి 2లో..

# యువకుల్ని హంతకుల్ని చేస్తోంది..

- ఉక్కు పాదం మోపాల్సిందే
- పెనమలూరు ఘటనపై చంద్రబాబు
- గంజాయి మత్తులోనే యువకుడి హత్య
- ఉక్కు పాదం మోపాలన్న టీడీపీ అధినేత చంద్రబాబు



అమరావతి, (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో గంజాయి యువత ప్రాణాలు తీస్తుంది.. వారిని హంతకులనూ చేస్తోంది అన్నారు టీడీపీ అధినేత చంద్రబాబు. విజయవాడ గంజాయి ఘటనపై ట్వీట్ చేశారు. గంజాయి పై ఉదాసీనత దాన్ని మన బిడ్డల వరకూ తెస్తోందన్నారు. ఏపీలో విచ్చలవిడి గంజాయి వినియోగం యువత భవిష్యత్తుని నాశనం చేయడమే కాదు.. ఏకంగా ప్రాణాలను కూడా తీస్తోంది అన్నారు. విజయవాడ సమీపంలో గంజాయి మత్తులో జరిగిన చిన్న గొడవ ఏకంగా అజయ్ సాయి అనే యువకుడి ప్రాణాలు తీసిందని.. మరో 5 గురిని హంతకులను చేసింది. దీనికి ఈ ప్రభుత్వ సమాధానం ఏంటి అని ప్రశ్నించారు. వాడవాడలా విస్తరిస్తున్న గంజాయిపై ఇంత ఉదాసీనత ఎందుకని.. ఒకసారి గంజాయికి అలవాటు పడిన వారి జీవితం ఎంత ప్రమాదంలోకి వెళ్తుందో అధికారులు అర్థం చేసుకోరా అన్నారు. ఈ ఉదాసీనత వల్ల గంజాయి మహమ్మారి మన బిడ్డల వరకు వస్తుంది అని మర్చిపోకండి.. పక్కా ప్రణాళికతో గంజాయి సరఫరాపై ఉక్కుపాదం మోపాలని

తరువాయి 2లో..

## టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు.. మరో నలుగురి అరెస్టు

హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రశ్న పత్రం లీకేజీ కేసులో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. విచారణలో భాగంగా సిట్ అధికారులు మరో నలుగురిని అరెస్ట్ చేశారు. ఈ నలుగురూ ఏఈ, ఏఈఈ ప్రశ్నపత్రం కొనుగోలు చేసినట్లు సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తాజాగా నలుగురిని అరెస్టు చేయడంతో అరెస్టుల సంఖ్య 27కు చేరింది. నిందితులు ప్రవీణ్, డాక్యా నుంచి వీరు ప్రశ్నపత్రాలు కొనుగోలు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి, డాక్యా నాయక్, రాజేశ్వర్ నాయక్‌లను రెండుసార్లు కస్టడీకి తీసుకొని ప్రశ్నించినా ప్రశ్నపత్రాల లీకేజీకి సంబంధించి పెద్దగా వివరాలు వెల్లడించలేదు.

దీంతో సిట్ అధికారులు సాంకేతికతను ఆధారంగా చేసుకొని దర్యాప్తు వేగం పెంచారు. బ్యాంకు ఖాతాలను పరిశీలించడంతో పాటు, నిందితుల కాల్ డేటా ఆధారంగా కూపీ లాగారు. అనుమానాస్పద లావాదేవీలతో పాటు గతేడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది

తరువాయి 2లో..




# గంజాయి రహిత రాష్ట్రమే ధ్యేయం




విశాఖ క్రైమ్ (విజయభాను న్యూస్): రాష్ట్ర డి.జి.పి కే. రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాలతో విశాఖ నగర పోలీస్ కమీషనర్ డా.సి.ఎమ్. త్రివిక్రమవర్మ విశాఖ రేంజ్ డి.ఐ.జి శ్రీ ఎస్. హరి కృష్ణ,ఐ.పి.ఎస్., మరియు ఐదు జిల్లాల ఎస్.పి లు అయిన కే.వి.మురళి కృష్ణ,ఐ.పి.ఎస్., ఎస్.పి(అనకాపల్లి), తుహిన్ సిన్హా,ఐ.పి.ఎస్., ఎస్.పి(ఏ.ఎస్.ఆర్), జి.ఆర్.రాధికా,ఐ.పి.ఎస్., ఎస్.పి( శ్రీకాకుళం) విక్రాంత్ పాటిల్,ఐ.పి.ఎస్., ఎస్.పి(మన్యం) దీపిక ఎం.పాటిల్, ఐ.పి.ఎస్., ఎస్.పి (విజయనగరం) తో రాష్ట్రంలో ఎన్.డి.పి.ఎస్ రవాణా కట్టడి దిశగా నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన పత్రికా సమావేశం నందు సి.పి త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ విశాఖ రేంజ్ డి.ఐ.జి మరియు రేంజ్ లో ఉండే ఐదుగురు ఎస్పీలతో గంజాయి రవాణా అరికట్టడానికి ముఖ్యంగా తీసుకోవలసిన చర్యలు గురించి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి క్లుప్తంగా చర్చించడం జరిగినదని,గంజాయి ని ఒరిస్సాలో ఉన్నటువంటి కోరాపుట్ మరియు దాని చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఏ.ఎస్.ఆర్ జిల్లా మీదుగా నగరానికి చేరుకొని ఇక్కడ నుంచి వివిధ రాష్ట్రాలకు పంపిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా గంజాయి పట్టుబడిన సమయాలలో వారు ఎవరి వద్ద నుంచి కొనుగోలు చేశారు మరియు ఆ గంజాయి ఎవరికి చేరుతుందని పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని వివరించారు. 2021 లో 221 కేసులు నమోదుచేసి 2700కేజీల గంజాయి, 2022 లో 257 కేసులు నమోదుచేసి 6200 కేజీలు గంజాయి మరియు ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 88 కేసులు నమోదుచేసి 1800 కేజీల గంజాయి సీజ్ చేసి 332 మంది నిందితులను అరెస్ట్ చేసాము అని తెలిపారు. నగరంలో ఉన్నటువంటి 510 హొటళ్లకు వచ్చి బస చేసిన వారిలో ఎవరైనా అపరిచితులు లేదా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చినవారి

తరువాయి 2లో..

## మరింత జవాబుదారీతనం కోసం నర్సీపట్నం లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం : మరింత జవాబుదారీతనం కోసమే జగనన్నకు చెబుదామనే కార్యక్రమాన్ని నర్సీపట్నంలో ప్రారంభించినట్లు ఎంపీపీ సుర్ల రాజేశ్వరి తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎం జయ మాధవితో కలిసి ముఖ్యమంత్రి లాంచ్ చేసిన ఈ పథకాన్ని ఈ సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారిరువురూ విలేకరులతో మాట్లాడుతూ ఏరోజైనా 1902 నెంబర్ కు నేరుగా తమ ఫిర్యాదులను ముఖ్యమంత్రికి చేయవచ్చని సూచించారు.

అదే సమయంలో ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్డిఓ కార్యాలయానికి స్పందన ద్వారా ఇచ్చిన ఫిర్యాదులకు కూడా నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీక్ష జరుగుతుందని చెప్పారు. దీనికి సంబంధించి జిల్లా స్థాయిలోనూ, డివిజన్ స్థాయిలోనూ, మండల స్థాయిలోనూ ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ప్రత్యేకంగా నియమించారని వారు తెలిపారు.

## పేమెంట్లు చెల్లింపుల కోసం చెరుకు రైతులు ఎదురుచూపు

- సకాలంలో పేమెంట్లు చేయకపోతే ఫ్యాక్టరీకి మరింత గడ్డు పరిస్థితి

- చెరకు రైతు ఐక్యవేదిక నాయకులు

శిలపర శెట్టి సూర్యరావు



చోడవరం ( విజయ భాను న్యూస్)- గోవాడ చక్కర కర్మాగారానికి చెరకు సరఫరా చేసి నెలలు గడుస్తున్న నగదు చెల్లింపు తీవ్ర జాప్యం జరుగుతుండడంతో, చెరకు రైతులు పేమెంట్ కోసం ఎదురుచూస్తున్నారని చెరకు రైతు సంఘం ఐక్యవేదిక నాయకులు శిలపరశెట్టి సూర్యారావు అన్నారు. స్థానిక విలేకరుల ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది జనవరిలో వచ్చేసంక్రాంతి పండుగ నాటికి అప్పటివరకు ఫ్యాక్టరీకి చెరుకు సరఫరా చేసిన రైతులకు మొదటి పేమెంట్లు పడేవని, ఈ ఏడాది చెరుకు పేమెంట్ ల పరిస్థితి దారుణంగా ఉందని సూర్యారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చెరకు సాగు అంటేనే ఖర్చుతో కూడుకున్నదని, నగదు చెల్లిస్తే గాని ఫ్యాక్టరీకి చెరుకును సరఫరా చేయలేని పరిస్థితి ఉందని, చెరుకు కటింగ్ కు కూలీలకు, బళ్ళు అద్దెలకు ముందుగానే నగదు ఇవ్వాల్సి వస్తుందని, దీని కోసం రైతులు అప్పులు చేసి చెల్లిస్తున్నారన్నారు. ఏదో ఒకలాగా చెరుకు సరఫరా చేసాము, పేమెంట్ పడుతుంది అనుకుంటే సకాలంలో ఫ్యాక్టరీ మేనేజ్మెంట్ చెల్లింపులు చేయకపోవడంతో తీసుకున్న అప్పులకు వడ్డీలు మరింత భారంగా మారుతున్నాయని, ప్రస్తుతం చెరుకు నాట్లు వేసేందుకు రైతుల వద్ద డబ్బులు లేక, ఖాళీ భూములుగాను, గడ్డి భూములు గా మారుస్తున్నారన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం, స్థానిక ప్రజా ప్రతినిధులు కల్పించుకొని పేమెంట్ చెల్లింపులు వేగవంతం చేయనట్లయితే ఈ ఏడాది కన్నా వచ్చే ఏడాది చెరకు సాగు విస్తీర్ణం మరింత తగ్గే పరిస్థితి ఉందని, ఇలాంటి పరిస్థితి వస్తే భవిష్యత్తులో గోవాడ షుగర్ ఫ్యాక్టరీ మరింత గడ్డు పరిస్థితి ఎదుర్కోక తప్పదన్నారు. ఇప్పటికైనా చెరుకు పేమెంట్ల వేగాంతంగా జరిగేలా ఫ్యాక్టరీ మేనేజ్మెంట్ చర్యలు చేపట్టాలని కోరారు.

## తమపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదు

చోడవరం( విజయభాను న్యూస్)- మండలంలోని గౌరీపట్నం గ్రామంలో తమకు చెందిన భూమిపై చేస్తున్న ఆరోపణలు నిజం కాదని, ఇలా తప్పుడు ఆరోపణలు చేయడం తగదని గ్రామానికి చెందిన తోట వెంకట సత్యవతి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరుల తో సత్యవతి మాట్లాడుతూ, వారసత్వంగా వచ్చిన భూమి మా ఆధీనంలోనే ఉందని, ఇటీవల రెవెన్యూ అధికారుల సైతం వచ్చి పరిశీలన చేశారన్నారు. ఈ భూమి విషయంలో నాపై ఆరోపణలు చేయడం తగదన్నారు. అన్ని రికార్డులు పరిశీలించిన తర్వాతనే అధికారులు నిర్ణయం తీసుకుంటారని, వారి పైన ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష్మీ గణపతి హెూమ పూజ



చోడవరం ( విజయ భాను న్యూస్) : స్థానిక స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా లక్ష్మీ గణపతి వామ పూజ కార్యక్రమాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు, అర్చక స్వామి లతో కలిసి హెూమపూజ నిర్వహించారు. హెూమ పూజ లో పాల్గొన్న భక్తులకు స్వయంభు విఘ్నేశ్వర స్వామి దర్శనం కల్పించి, ప్రసాద వితరణ చేపట్టారు. స్థానిక భక్తులతో పాటు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కొన సాగుతున్న స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు



కాకినాడ, మే 9 : స్థానిక దేవాలయం వీధిలో ఉన్న శ్రీ వేణుగోపాస్వామి ఆలయంలో ఈ నెల 11 న శ్రీ అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ప్రతిష్ట కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో రుత్వికులు, నిర్వాహకులు, భక్తులు, దాతలు నిర్వహిస్తున్నారు. అలాగే నాలగవ రోజైన సోమవారం నాడు ఉదయం 6 గంటల నుంచి భగవాద ఆరాధన, బాలభోగ మంగళాశాసనములు, విన్నపాలు, కర్మాంగస్నపనము, నిత్య పూర్ణాహుతి, రాజభోగ మంగళాశాసనములు, సాయంత్రం ఐదు గంటలకు జలాధివాసము, అధివాస హెూమాలు వంటి వివిధ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే 5వ రోజైన మంగళవారం మూల నక్షత్రం రోజు ఉదయం ఆరు గంటల నుంచి భగవాదారాధన, బాలాబోగ మంగళాశాసనములు మొదలయి సాయంత్రం ఆరు గంటలకు ఛాయాధివాసం, ఛాయస్నపనం ,నిత్య పూర్ణహుతి అనంతరం తీర్ధ ప్రసాద వినియోగం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. దేవుని ఈ కార్యక్రమాలలో నగర భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

## పెట్రోల్ బంకులు యాజమాన్యం తోలి ప్రాంతీయ పరిపాలన అధికారి సమావేశం



యానం విజయ భాను : యానం కేంద్ర పాలిత ప్రాంతం యానం నియోజకవర్గం పెట్రోల్ బంకులు యాజమాన్యంతో ప్రాంతీయ పరిపాలన అధికారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. యానంలోని పెట్రోల్ బంకుల అవకతవకలపై పలు ఫిర్యాదులు రాగా, ఈ నేపథ్యంలో యాజమాన్తో సమావేశం అంశాలను చర్చించారు. 2500 లీటర్ల వరకు ఆంధ్ర వ్యక్తులు కొనుగోలు చేయొచ్చని, అంతకంటే ఎక్కువగా కొనుగోలు చేయాల్సి వస్తే రిజిస్టర్లో నమోదు చేయాలని బంకు యాజమాన్యానికి ఆర్ ఏ ఓ సూచించారు.

అనంతరం అర్ధరాత్రి వేళ, మరుగుదొడ్ల సదుపాయం, విద్యుత్ దీపాలు వెలిగించాలని అలాగే వ్యాపార సమయంలో స్థానికులు ఎవరైనా ఒక లెటర్ కి పెట్రోల్ కి వస్తే వెనువెంటనే పెట్రోల్ పోసి పంపాలని వ్యాపారులను ఆర్యవో కోరారు.

ఈ కార్యక్రమంలో కంచర్ల చిన్నబ్బాయి, కోలా కామేశ్వరరావు, చిన్ని, బన్నీ, నల్లం నాగబాబు పలు పెట్రోల్ బంక్ చెందిన యాజమాన్యం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలు గ్రామాలను పరిశీలించిన మునిస్వామి



యానం విజయ భాను : యానం నియోజకవర్గం పరిధిలో మెట్టకూర్ కి అనుకుని ఉన్న పలు గ్రామాలలో రీజనల్ అడ్మినిస్ట్రేటర్ ఆకస్మితకు తనిఖీలు చేశారు. ప్రధానంగా పలు ఫిర్యాదులలో నేపథ్యంలో త్రాగునీరు, డ్రైనేజీ ఆధునికరణ, ఆయా కాలనీలలో ఇంటి ఎదురు ఆక్రమణలకు గురైన స్థలాలను తొలగించాలని, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయిల్ ఆదేశించారు.

## అన్నదానం చేసిన అభిమానులు



యానం విజయ భాను : యానం నియోజకవర్గం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ 31 వ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు కోరంగిలోని అనాధాశ్రమంలో చిన్నారులకు వయవృద్ధులకు, సుమారు 40 మందికి అన్నదానంతో పాటు, ఫ్రూట్స్, స్వీట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కనకాల రాజు, సబతి లోకేశ్వరరావు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## 'జగనన్నకు చెబుదాం' ప్రారంభం

ప్రభుత్వ సేవలను పొందడంలో అడ్డంకులకు పరిష్కారమవుతుందన్నారు. ప్రజలకు సేవ అందించేందుకే తాను ఈ స్థానంలో ఉన్నానని.. ఫిర్యాదు నమోదు చేసిన వెంటనే వైఎస్సార్ ఐటీ కేటాయిస్తారన్నారు. ఐవీఆర్ఎస్, ఎస్ఎంఎస్ ద్వారా ఫిర్యాదు స్టేటస్‌పై ప్రత్యక్షంగా సీఎం కార్యాలయం పర్యవేక్షణ ఉంటుందన్నారు. అధికారులంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతారన్నారు సీఎం. ఎవరికైనా సమస్య ఉంటే.. వెంటనే 1902 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాల్సి ఉంటుంది. కాల్ సెంటర్ ప్రతినిధికి సమస్యను చెప్పగానే.. ఫిర్యాదును నమోదు చేసుకుని యువర్ సర్వీస్ రిక్వెస్ట్ (YSR) ఐడీని కేటాయిస్తారు. ఆ తర్వాత ఫిర్యాదుపై స్టేటస్ గురించి ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్ ద్వారా అప్‌డేట్ చేస్తారు. సమస్య పరిష్కారం తర్వాత ప్రభుత్వ సేవలపై ప్రజలు తమ అభిప్రాయాన్ని పంచుకోవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతి పరిష్కారం అయ్యేలా ట్రాకింగ్ విధానాన్ని తీసుకొచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఒకవేళ పథకాలు అందని పక్షంలో.. ఏవైనా సమస్యలు ఎదురైతే ఫిర్యాదు చేయొచ్చు. ప్రభుత్వ సేవలకు సంబంధించి మరే ఇతర వ్యక్తిగత ఇబ్బందులున్నా 1902కు కంప్లైంట్ చేయొచ్చు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రభుత్వం కోరింది.

## గంజాయి రహిత రాష్ట్రమే ధ్యేయం

గురించి మరియు అనుమానస్పదంగా ఎవరైనా కనిపిస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలని వారికి నోటీసులు జారీ చేశామని తెలిపారు, అదేవిదంగా ట్రాన్స్ పోర్ట్ ఆర్గనైజేషన్స్ మరియు కొరియర్ సంస్థలకు కూడా నోటీసులు జారీచేసి గంజాయి రవణాకు సంబంధించిన సమాచారం ఇవ్వాలని తెలిపారు. నగరానికి గంజాయి రావడానికి అవకాశం ఉన్నటువంటి మార్గాలలో చెక్ పోస్టులు ఏర్పాటుచేసి వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు, డ్రగ్స్ కు బానిసైన సుమారు 550 మందికి లి"మార్పు"లి అనే కార్యక్రమం ద్వారా వారి తల్లితండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగుతుందని అదేవిదంగా డ్రగ్స్ వాడకం వలన జరిగే దుష్పరిణామాలు గురించి ఇప్పటికే స్కూల్స్, కాలేజీలలో మరియు పబ్లిక్ ప్రదేశాలలో అవగాహన కల్పించే బ్యానర్స్ ఏర్పాటు చేయడమైనది తెలిపారు. రేంజ్ డి.ఐ.జి మాట్లాడుతూ ఎ.ఎస్ ఆర్ జిల్లాలో 2021లో "ఆపరేషన్ పరివర్తన" ప్రారంభించగా 2021 - 2022 సంవత్సరమునకు గాను సుమారు 7500 ఎకరాలలో ఉన్నటువంటి గంజాయి పంటను నాశనం చేశామని, అదేవిదంగా ఈ సంవత్సరం సుమారు 1100 ఎకరాలలో గంజాయి పంటను నాశనం చేసామని తెలిపారు. ఏ.ఎస్.ఆర్ జిల్లాలో ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి గంజాయి వలన జరిగే దుష్పరిణామాలు గురించి వివరించి, గంజాయి కాకుండా ప్రత్యామ్నాయ పంటలను వేసుకోవాలని వారికి వివరించామని తెలిపారు. ఒరిస్సా నుంచి ఆంధ్రకు వచ్చే మార్గాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తరచూ వాహనాలు తనిఖీ చేస్తున్నామని తెలిపారు. ఐదు జిల్లాల ఎస్.పి లు వారి వారి జిల్లాల నందు NDPS కేసులు, అరెస్టు చేసిన వారి వివరాలు, సీజ్ చేసిన పరిమాణం, రవాణా కట్టడికై తీసుకుంటున్న చర్యలను వివరించారు.

## యువకుల్ని హంతకుల్ని చేస్తోంది..

డిమాండ్ చేశారు. విజయవాడ సమీపంలో జరిగిన ఓ హత్య ఘటనను చంద్రబాబు ప్రస్తావించారు. కృష్ణా జిల్లా పెనమలూరు పోలీస్‌స్టేషన్ కానూరు శ్మశానం రోడ్డులో నాగార్జున, అజయ్‌సాయి, ప్రశాంత్, మణికంఠ, మరో ఇద్దరు కలసి ఆదివారం సాయంత్రం గంజాయి తాగుతున్నారు. ఇంతలో అజయ్ సాయి ఇయర్ బడ్స్ తీసుకుని తిరిగివ్వలేదని.. యువకుల మధ్య గొడవ మొదలైంది. ఆ తర్వాత అక్కడి నుంచి అందరూ వెళ్లిపోయారు. మళ్లీ యువకుల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఐదుగురు యువకులు అజయ్ సాయిపై గంజాయి మత్తులో దాడి చేయడంతో.. అతడు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఆ తర్వాత అందరూ కలిసి ఓ ప్లాన్ వేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడినట్లు నమ్మించేందుకు సిద్ధమయ్యారు. ప్రశాంత్, మణికంఠలు బైక్‌పై అజయ్ సాయిని పటమట డొంక రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కంకిపాడు దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడని చెప్పి ఆస్పత్రికిలో చేర్చారు. వెంటనే డాక్టర్లు కంకిపాడు పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు ఆస్పత్రికి వచ్చి ఆరా తీశారు. ఈ క్రమంలో అజయ్ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం ప్రాణాలు కోల్పోయాడు.

అజయ్ ఒంటిపై ఉన్నవి రోడ్డు ప్రమాదం వల్ల తగిలిన గాయాలు కావని డాక్టర్లకు పోలీసులకు చెప్పారు. వెంటనే పెనమలూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోగా.. మరో మరో ముగ్గురి కోసం గాలిస్తున్నారు. అయితే మృతుడిపై ఇప్పటికే పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో గంజాయి కేసు ఉందని తెలుస్తోంది. యువకులు గంజాయి మత్తులోనే అజయ్ సాయిపై దాడి చేశారని చెబుతున్నారు. ఈ ఘటనను చంద్రబాబు ప్రస్తావించారు.

## మీ అందరి కల నా కల

1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగినప్పుడే ఇది సాధ్యమవుతుంది' అని మోడీ లేఖలో తెలిపారు. కాగా, ప్రజలనుద్దేశించి మాత్రమే కాదు.. కర్ణాటక పట్ల బిజెపి పార్టీ నిబద్ధతను ఆయన లేఖలో ప్రస్తావించారు. 'కోవిడ్ - 19 మహమ్మారి సమయంలో బిజెపి ప్రభుత్వ హయాంలో సంవత్సరానికి రూ. 90 వేల కోట్లకు పైగా కర్ణాటక విదేశీ పెట్టుబడులను పొందింది. అదే గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేవలం రూ. 30 వేల కోట్లు మాత్రమే విదేశీ పెట్టుబడులను పొందగలిగింది. పెట్టుబడులు, పరిశ్రమలు, ఆవిష్కరణలలో కర్ణాటక నెం.1గా విద్య, ఉపాధి, వ్యవస్థాపకతలో నెం.1గా మార్చాలనుకుంటున్నాము.' అని మోడీ లేఖలో రాశారు. అలాగే 5.2 కోట్ల మంది ఓటర్లున్న కర్ణాటకలో తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 9.17 లక్షలమంది యువత తొలిసారిగా ఓటుహక్కును వినియోగించనున్నారు. ఇక ఈ సందర్భంగా ఆయన గ్రామీణ, పట్టణ మౌలిక సదుపాయాలను ప్రస్తావిస్తూ.. 'కర్ణాటకలో రాబోయే రోజుల్లో పట్టణ మౌలిక సదుపాయాలను సృష్టించడం, రవాణాను ఆధునీకరించడం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జీవన నాణ్యతను పెంచడం కోసం బిజెపి ప్రభుత్వం పని చేయనుంది. అలాగే మహిళలకు, యువతకు అవకాశాలను సృష్టించనుంది' అని ఆయన లేఖలో పేర్కొన్నారు. 'కర్ణాటకలోని ప్రతి పౌరుడి కల నా కల' అని మోడీ తన బహిరంగ లేఖలో తెలిపారు. ఇక ఈ సందర్భంగా ఆయన లేఖతోపాటు కర్ణాటక రాష్ట్ర ప్రజలకు ఓ వీడియో సందేశాన్ని పంపారు. 'రాష్ట్రాన్ని నెం.1 చేయడానికి ఎన్నికల రోజున ఓటు వేయాలి' అని వీడియో సందేశం ద్వారా మోడీ ఆ రాష్ట్ర ప్రజలను కోరారు. రేపు జరగబోయే ఎన్నికల బరిలో బిజెపి 224 మంది అభ్యర్థులను, కాంగ్రెస్ 223, జెడిఎస్ 207 మంది అభ్యర్థులను నిలబెట్టింది. ఎన్నికల పోలింగ్ బుధవారం జరగనుంది. ఇక ఎన్నికల ఫలితాలు మే 13వ తేదీన వెలువడనున్నాయి.

## టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు.. మరో నలుగురి అరెస్టు

మార్చి వరకు నిందితులు చేసిన ఫోన్ కాల్స్‌ను అధికారులు పరిశీలించారు. ఇందులో భాగంగా అనుమానాస్పద ఫోన్ కాల్స్‌కు సంబంధించిన వివరాలు సేకరించి దర్యాప్తు చేశారు. సదరు వ్యక్తులను పిలిచి ప్రశ్నించడంతో అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. మురళీధర్ రెడ్డి, మనోజ్ ఏఈఈ ప్రశ్నపత్రాన్ని కొనుగోలు చేసినట్లు కాల్ డేటా, బ్యాంకు లావాదేవీల ఆధారంగా గుర్తించారు. ఇవాళ అరెస్ట్ చేసిన నలుగురు సైతం ప్రశ్నపత్రాల కోసం ప్రవీణ్, డాక్యానాయక్‌లకు డబ్బులు చెల్లించినట్లు సిట్ అధికారులు తేల్చారు. ఈ కేసులో సిట్ అధికారులు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. సరైన ఆధారాలు లభిస్తే వాళ్లను కూడా అరెస్టు చేసే అవకాశం ఉంది.

# శానిటరీ సిబ్బందికి కొబ్బరినూని పంపిణీ



గాజువాక (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 74 వ వార్డు పరిధిలో పనిచేస్తున్న శానిటరీ సిబ్బందికు వార్డు కార్పొరేటర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తిప్పల వంశీ రెడ్డి ఆధ్వర్యంలో దల్లివాని పాలెం శానిటరీ కార్యాలయంలో మంగళవారం సుమారు రెండు కేజీల కొబ్బరి నూనె అందజేశారు. ఈ సందర్భంగా వంశి రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో శానిటరీ సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఎప్పటికప్పుడు వార్డులో పేరుకుపోయిన పారిశుధ్యన్ని శుభ్రం చేయడం అలాగే వార్డులో ఎక్కడ కూడా అపరిశుభ్రంగా లేకుండా నిరంతరం పనిచేసి అన్ని ప్రాంతాలను పరిశుభ్రం చేస్తున్న శానిటరీ సిబ్బందికి వార్డు ప్రజలందరి తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీఇన్స్పెక్టర్ నర్సింగరావు, రాంబాబు, రామకృష్ణ, మధు, జివిఎంసి సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్

## సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి



పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రవి పఠాన్ సెట్టి ని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పరవాడ మండలంలో గల వివిధ అపరిష్కృత సమస్యలపై వినతి పత్రం అందచేసిన రాష్ట్ర సిఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు కలిసి వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా రావాడ, తానాం, భరణికం గ్రామ పంచాయతీల లో జగనన్న లే ఔట్ కు సంబంధించి స్థల సమస్య ను వెంటనే పరిష్కరించాలని మరియు పరవాడ మండలం లో అంధుల ఫెడరేషన్ కు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని,అలాగే వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్మించబోయే వాసవి కన్యకా మరమేశ్వరి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని , గొర్లివాన్నిపాలెం పంచాయతీ లో రేషన్ కార్డ్ లు సుమారు 1500 వున్నందున రేషన్ డిపో ను విభజించాలని, అలాగే రావాడ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమి,మరియు ఫారెస్ట్ భూమి కలసి సుమారు 600 ఏకరాల భూమి వున్నందున ఫారెస్ట్,రెవెన్యూ శాఖల జాయింట్ సర్వే నిర్వహహించి ప్రజల అవసరాలకు ఉపయోగించుకొనేందుకు సదరు భూమిని సుమారు 180 ఎకరాలు ప్రభుత్వ భూమి ని ఫారెస్ట్ భూమి నుండి సబ్ డివిజన్ చేసి విభజించాలని కలెక్టర్ కి వినతిపత్రం అందచెయ్యడం జరిగింది. పరవాడ మండలం లో జగనన్న ఇళ్ల కోసం దరఖాస్తు చేసిన వారందరికీ 90 రోజుల్లోగా స్థలాలు కేటాయించి ఇళ్ళు మంజూరు చెయ్యాల్సిసింది గా విన్నవించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామరావు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, పి.బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అవంతి కళాశాలలో రక్తదాన శిబిరం




**భీమునిపట్నం, విజయభాను న్యూస్ :** తగరపువలస దగ్గర చెరుకుపిల్లి లో ఉన్న అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ %ಡ%టెక్నాలజీ లైఫ్ షేర్బ్లడ్ బ్యాంక్,ఎన్ ఎస్ ఎస్ యూనిట్ సహకారంతో అవంతి కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరం ను డాక్టర్ మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం చేసే రక్తదానం వలన ఎంతో మంది జీవితాలు కాపాడగలిగే వారమవుతామనీ చెప్పారు. యువత రక్తదానం చేయడంలో ముందు ఉండాలనీ అన్నారు. డాక్టర్ వి.సుమన మాట్లాడుతూ రక్త కొరతను తీర్చడానికి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సహంగా పాల్గొని రక్తదానం చేసారు.ఈ కార్యక్రమం ద్వారా 107 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. సేకరించిన రక్తం అవసరమైన రక్త మార్పిడి రోగులకు ఉపయోగ పడుతుందనీ విద్యార్థులు చెప్పారు.

# జనసేనకు పెరుగుతున్న ఆదరణ



**విశాఖపట్నం, విజయభాను న్యూస్ :** జనసేన పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, వచ్చే ఎన్నికలలో పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉన్నారని దక్షిణ నియోజక వర్గం జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు.

దక్షిణ నియోజకవర్గం లో ఆయన చేపట్టిన పవనన్నా ప్రజాబాట కార్యక్రమం 36వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా నియోజకవర్గంలోనూ పలు ప్రాంతాలలో ఆయన పర్యటించారు.గడపగడపకు తిరిగి ప్రతి ఒక్కరిని నేరుగా కలిశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూవచ్చే ఎన్నికల తర్వాత కచ్చితంగా ప్రభుత్వం మారుతుందని, ప్రజా సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయని చెప్పారు.పవన్ కళ్యాణ్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు.ప్రజలు కూడా పవన్ కళ్యాణ్ వెంటే ఉన్నారని పేర్కొన్నారు.వచ్చే ఎన్నికలలో జనసేన పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో 41వ వార్డు జనసేన సీనియర్ నాయకులు సీనియర్ అంతోని శేఖర్, రామారావు, చిన్న, రాజు, సన్యాసి రావు, ప్రసాద్, అనిల్, సునీత, కేదార్నాథ్, బద్రీనాథ్, కుమారి, హేమ, రాజేశ్వరి, వెంకటి, వరద శ్రీను తో పాటుపలువురుజనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బోధివలసలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం



సబ్బవరం, విజయభాను న్యూస్ : మండలంలోని బోధివలస గ్రామంలో సోమ వారం సాయంత్రం మండల టిడిపి అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకు వైసీపీ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలంతా కలిసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అవగాహన లేని జగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి చంద్రబాబు నాయుడుని సీఎం అని చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గండి రవికుమార్ , దొడ్డి సూర్యప్రకాశరావు, గండి ముత్యాలయుడు, మాజీ ఎంపీపీ గండి దేముడు బాబు, మాజీ జెడ్పిటిసి, లీగల్ సెల్ టిడిపి ప్రధాన కార్యదర్శి రోంగలి దేముడుబాబు, పెందుర్తి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షుడు భోకం సత్యనారాయణ (కోకో కోల), పెందుర్తి నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లెక్కల అప్పలనాయుడు, టిడిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రేసిపూడి రమణ, గొంతుకూరి సూర్యనారాయణ, టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మీ క్వారీ కోసం దళితులను చంపేస్తారా

## క్వారీ లీజుదారులు నుండి ప్రాణ,మాన రక్షణ కల్పించాలని డిమాండ్

## దళితులకు అండగా నిలిచిన డివిఎంసి సభ్యులు ఎం అప్పలరాజు



జి కోడూరు దళితులతో క్వారీ వద్ద మాట్లాడుతున్న డివిఎంసి సభ్యులు ఎం అప్పలరాజు

అనకాపల్లి జిల్లా (నర్సీపట్నం), విజయభాను న్యూస్ : పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు అయింది మాకవరపాలెం మండలంలోని జీ కోడూరు గ్రామానికి చెందిన దళితులు పరిస్థితి రైతులు . సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సందర్భంగా స్పందించిన జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆదేశాల మేరకు మంగళవారం క్వారీని మైన్స్ అధికారులు సందర్శించారు.క్వారీ యజమానులకు భయపడి కోర్టుకు ఇప్పటికే హైకోర్టు ను ఆశ్రయించారు. అయినా దౌర్జన్యంగా క్వారీలో పేలుళ్లకి రంగం సిద్ధం చేసి, భయభ్రాంతులకు గురి చేస్తున్నారంటున్నారు. తమ ప్రాణాలకు తమ కుటుంబాలకు రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు. గ్రామంలో సర్వే నెంబరు 332లో సుమారు 60 ఎకరాల కొండ ఉంది దీని చుట్టూ 100 మంది రైతులకు సంబంధించి సుమారు 200 ఎకరాల పైచిలుకు పంట భూములు ఉన్నాయి. అందులో 60 ఎకరాల భూమి కేవలం 30 మంది దళిత కుటుంబాలకు చెందింది. ప్రస్తుతం వీరిని భయభ్రాంతులకు గురిచేసి, వీరిని ప్రలోభ పెట్టి, భయపెట్టి, వినకపోతే కేసులు పెట్టైనా క్వారీ ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నారు. దీంతో భయభ్రాంతులైన వారికి జిల్లా విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ ఎస్టీ సభ్యులు ఎం అప్పలరాజు సపోర్టుగా నిలిచి వారికి ఎటువంటి హాని జరిగినా ఊరుకునేది లేదని హెచ్చరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

.వారి అనుమతి లేకుండా, వారి భూముల్లో జొరబడటం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. చట్టప్రకారం వంద శాతం అట్రాసిటీ చట్టం ప్రకారం శిక్షార్హమైన పనులని గుర్తించుకోవాలి అని హెచ్చరించారు.

# నాయకత్వంలో భావవ్యక్తీకరణ కీలక పాత్ర పోషిస్తుంది



ములగాడ (విజయభాను న్యూస్) : నాయకత్వంలో భావవ్యక్తీకరణ కీలక పాత్ర పోషిస్తుందని, ఇతరులకు అర్థమయ్యేలా, చక్కటి భాషలో విషయాన్ని చెప్పడం అనేది నాయకత్వ లక్షణాల్లో అత్యంత ప్రముఖమైనదని మల్కాపురం శాఖా గ్రంథాలయ అధికారి వి. అజయ్ కుమార్ అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో రెండవ రోజు ఆంగ్ల భాష నైపుణ్యం పై తరగతులను ఆయన ప్రారంభిస్తూ– ఆంగ్ల భాష పరిజ్ఞానం ఉద్యోగాలను పొందడానికి, జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడానికి, ప్రపంచం పట్ల అవగాహన ఏర్పరచుకోవడానికి ఎంతో అవసరం అని అన్నారు. విద్యార్థి దశ నుండీ ఇంగ్లీష్ పై మరియు మాతృభాషపై అంతా పట్టు సాధించాలని ఆయన అన్నారు. అనంతరం జాతీయ సేవా పథకం కార్యకర్త తనూషా ఆధ్వర్యంలో ఇంగ్లీష్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రముఖ కవి కె.సత్తిరాజు నీతి కథలను విద్యార్థులకు తెలియజేశారు. గ్రంథాలయాల ప్రాధాన్యతను గురించి జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి. ఎస్. భాగ్యలక్ష్మి మరియు సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయా దేవి తెలియజేశారు. కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# టీడీపీల సమావేశంలో పలు తీర్మానాలు



**కొయ్యూరు, విజయభాను న్యూస్ :** కొయ్యూరు మండలం చింతలపూడి పంచాయతీలో టీడీపీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కొయ్యూరు మండలం లో ప్రతి పంచాయతీలో ఓటరు వెరిఫికేషన్ చేయాలని, ఇంటింటికి సర్వే నిర్వహించాలని, ప్రతి పంచాయతీలో సేవా మిత్రాలను గృహ సారధులను నియమించాలని నిర్ణయించారు. అలాగే గ్రామ స్థాయిలో మన తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క కమిటీని నియమించుకొని గ్రామస్థాయి నుంచి అధికార వైసిపి పార్టీ చేస్తున్న అరాచకాలను ప్రతి పంచాయతీలో ఎక్కడా కూడా ఒక్క హౌసింగ్ కూడా కట్టలేని పరిస్థితి ఇవన్నీ ఈ కమిటీల ద్వారా ప్రతి ఒక్కరికి గ్రామ స్థాయిలో వివరించేందుకు అవకాశం ఉంటుందని, రేపు రాబోయే ఎన్నికల్లో కిందిస్థాయి గృహసారథులు సేవా మిత్రాలు, బూత్ కమిటీలు యూనిట్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, అలాగే మండల అనుబంధ కమిటీలు ద్వారా రేపు రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేందుకు అవకాశం ఉంటుందని...

ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్యకర్తలు కిందిస్థాయి నుంచి ఎంత బాగా కష్టపడే పని చేశారని, దీంతో ప్రతి పంచాయతీలో ఈ గృహ సారధుల్ని సేవా మిత్రాలని త్వరగా పూర్తి చేసుకుంటే మన పార్టీకి ఇంకా బలం చేకూరుతుందని చెప్పడం జరిగింది.

# విజయభాను సంపాదకీయం

## వైకోమ్ స్ఫూర్తి

దేశంలోనే ఒక అతి పెద్ద సంఘటిత పోరాటానికి శత సంవత్సరం. సత్యాగ్రహ శతాబ్ది ఉత్సవాల స్వాగతోత్సవం. దేశ స్వాతంత్ర్య పోరాట ఉద్యమాన్ని పునరుజ్జీవనోద్యమాలతో అనుంధానించే ఒక ముఖ్యమైన ఘట్టానికి తొలి మెట్టు వైకోమ్ సత్యాగ్రహ పోరాటం. ఈ పోరాటమే అస్పృశ్యతకు వ్యతిరేకంగా కేరళ సహా దేశంలోని అనేక చోట్ల జరిగిన పోరాటాలకు, రాజకీయ ఉద్యమాలకు ప్రేరణ. నాటి సత్యాగ్రహ స్ఫూర్తి... ఆంగ్లేయులపైనే కాదు, ఆధిపత్యపు అరాచకం మీద కూడా నడిచింది. అంటరానితనం నిర్మూలన కోసం, అట్టడుగు వర్గాలకు గుడి దారులు తెరిపించిన అరుదైన ఉద్యమం ఇది. 'వైకోమ్ సత్యాగ్రహుల పోరాటం, స్వరాజ్య పోరాటానికి ఏ మాత్రం తక్కువ కాదు' అని 'యంగ్ ఇండియా' పత్రికలో గాంధీజీ అంటాడు. అన్ని కులాలకూ దేవాలయాల్లో ప్రవేశం కల్పించాలని, వైకోమ్ లోని ఆలయ వీధుల్లో నిషేధాన్ని తొలగించాలని 1924 మార్చి 30 నుంచి, 1925 నవంబర్ 23 వరకు 603 రోజుల పాటు ఈ నిరసన జరిగింది. అస్పృశ్యతకు వ్యతిరేకంగా సాగిన ఈ ఉద్యమం భారత స్వాతంత్ర్య పోరాటంలో ఒక భాగమే. ఆచారాలను, కులతత్వాన్ని తిరస్కరించాలన్న పిలుపు ఈ పోరాటంలో ప్రతిధ్వనించింది.

'తరతరాల బూజుభావాలకి పాతర్లలాంటి యీ ధర్మశాస్త్రాల్ని/ కులం పట్ల పవిత్ర భావాల్ని నూరిపోస్తోన్న యీ ధర్మశాస్త్రాల్ని/ ధర్మశాస్త్రాలకి దాస్యం చేయమని బోధిస్తోన్న యీ మతాన్ని/ పునాదుల్తో పాటు మూలమట్టంగా నాశనం చేయండి' అంటారు 'సత్యకామ జాబాలి'లో సివి. అణగారిన వర్గాల దేవాలయాల ప్రవేశం కోసం మొదటిసారిగా జరిగిన సంఘటిత ఉద్యమం. నారాయణగురు శిష్యుల్లో ఒకరైన జాతీయ కాంగ్రెస్ నేత టికె మాధవన్ అన్ని కులాలకూ దేవాలయాల్లో ప్రవేశం కల్పించాలంటూ 1918లో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ విజ్ఞప్తిని ఎవరూ పట్టించుకోకపోవడంతో... కాకినాడలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. గాంధీజీ సైతం తన మద్దతు ప్రకటించారు. అలా మొదలైన వైకోమ్ ఉద్యమంలో అనేక నిమ్నకులాలతో పాటు అగ్రవర్ణంగా పేరొందిన నాయర్లు సైతం పాల్గొన్నారు. ముగ్గురు చొప్పున దేవాలయం వీధుల్లోకి శాంతియుతంగా వెళ్లడం, వారిని అరెస్టు చేయగానే, మరో ముగ్గురు బయల్దేరడం. ఇదే తంతు రోజులపాటు కొనసాగింది. క్రమంగా జైళ్లన్నీ నిండిపోయాయి. భారీ వర్షాలకు సైతం వెనక్కు తగ్గలేదు. నారాయణ గురు తన వేలూరు మఠాన్ని సత్యాగ్రహులకు కార్యాలయంగా మార్చారు. 1925 మార్చిలో జైలు నుంచి విడుదలైన గాంధీజీ వైకోమ్ రావడంతో సత్యాగ్రహులకు బరింత బలం చేకూరింది. పునరుజ్జీవనోద్యమ ఆలోచనలు ప్రతివారినీ ప్రభావితం చేసే గొప్ప ప్రవాహంగా ఎదిగాయి. ఉద్యమం తీవ్ర రూపం తీసుకోవడంతో ట్రావెన్‌కోర్ మహారాణి దిగి వచ్చింది. నాలుగింట మూడు ఆలయ దారుల్లో అన్ని కులాల వారికీ అనుమతిచ్చింది. దీనికి గుర్తుగా సత్యాగ్రహ శతాబ్ది ఉత్సవాలు ఏప్రిల్ 1 నుంచి కేరళలో ప్రారంభమయ్యాయి. కుల ఆధారిత సమాజం సృష్టించిన నిషేధాలు, ఆచారాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో కులతత్వం లేని ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రధానమైనది. వైకోమ్ సత్యాగ్రహ ఆందోళనల్లో భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రజలు... అదే స్థాయిలో చైతన్యాన్ని, స్ఫూర్తిని పొందారు. ఇప్పుడు సత్యాగ్రహ శత జయంతి జరుపుకుంటున్న సమయంలో ఈ చైతన్యం మరింత స్ఫూర్తిని రగిలించేదిగా వుండాలి. సత్యాగ్రహం వైకోమ్ ఆలయ ప్రాంగణంలో జరిగినప్పటికీ అన్ని కులాలు, మతాల వారు పాల్గొన్న ఉద్యమం. కుల ఆధారిత నిషేధాలు, వివక్ష, స్వేచ్ఛ నిరాకరణలకు వ్యతిరేక పోరాటానికి నాంది. మతోన్మాదం పెచ్చుమీరి, సంఘ్‌పరివార్ శక్తులు దళితులు, గిరిజనులు, మైనారిటీలపై దాడులకు తెగబడుతోన్న వైనం నాటి పరిస్థితికే మాత్రం తీసిపోదు. నేడు ఈ పరిస్థితిని ఎదుర్కోవడమంటే... నాటి వైకోమ్ సత్యాగ్రహ ఉద్యమానికి నిజమైన వారసత్వాన్ని కొనసాగించడమే. 'నా పుట్టుక అసహ్యమైనప్పుడు/ పరమ అసహ్యమైన పుట్టుక నుండి/ కళ్ళు తెరిచిన దేవుళ్ళను కొలుస్తున్న/ మీ పుట్టుకనే నేను ఇప్పుడు సవాల్ చేస్తున్నాను' అంటాడో కవి. ఇది నిరంకుశత్వంపై పోరాటం. తనకు జరిగిన అవమానాల వేదన నుంచి రగిలిన చైతన్య స్ఫూర్తితో స్వేచ్ఛా, సమానత్వం కోసం సాగించే సమరం. ఇది మన వారసత్వం.

## జిల్లాలో 45 మందికి కారుణ్య నియామకాలు అందజేసిన కలెక్టర్ డా ఎ మల్లికార్జున

2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈరోజు ఉద్యోగాలు పొందిన అభ్యర్థులతో కలిపి 244 మందికి నియామక పత్రాలు అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగంలో చేరిన తరువాత కూడా ఉన్నత విద్యనభ్యసించాలని, నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వారందరూ నిస్వార్ధంగా, నిష్పక్షపాతంగా, నిజాయితీగా తమ విధులను నిర్వహించాలన్నారు. ఉద్యోగం పొందిన ప్రతి అభ్యర్థి చేసే పనిలో నైపుణ్యత, నాలెడ్జ్, అవగాహన కలిగి ఉంటే ఉన్నత స్థితికి చేరుకోవచ్చు అని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎంతో మంది వేచి చూస్తున్నారని... క్లిష్ట సమయంలో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఏ పని అప్పగించిన బాధ్యత యుతంగా పనిచేసి ఉన్నతాధికారుల గుర్తింపు పొందాలని కలెక్టర్ అన్నారు. కుటుంబ బాధ్యతలను కూడా సరిగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ , డిఆర్వో ఎస్ శ్రీనివాసమూర్తి , కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి ఈశ్వరరావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి




గాజువాక (విజయభాను న్యూస్ ): పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినయోగం పూర్తి గా తగ్గించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీవీఎంసీ 87 వ వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాధం అన్నారు. మంగళవారం వార్డు పరిధి తిరుమలానగర్ లో జరిగిన స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా పాల్గొన్న ఆయన ఈ సందర్బంగా మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, తడి పొడి చెత్త వేరు వేరు గా పారిశుధ్య కార్మికులు కి అందజేయాలని,ఇంకుడు గోతులు ప్రతి ఇంట్లో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నార సంచులు వినియోగించాలని అన్నారు. ప్లాస్టిక్ వినయోగంతో పర్యావరణానికి ఎంతో నష్టమన్నారు. పర్యావరణ పరిరక్షణ లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. తిరుములనగర్ అసోసియేషన్ పర్యావరణం పై చేసే కార్యక్రమాలు అభినందనియమన్నారు. ఈ కార్యక్రమం లో జీవీఎంసీ ఏఎంహెచ్ఓ కిరణ్ కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ అప్పారావు, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు స్థాయిలో వైకాపా నాయకుల చేస్తున్న అక్రమ వసూళ్లు భూకబ్జాలపై క్షేత్రస్థాయిలో ఎండగట్టాలి




గాజువాక (విజయభాను న్యూస్ ) : వార్డు స్థాయిలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైసీపీ నాయకులు చేస్తున్న అక్రమ వసూళ్లు, భూకబ్జాలు,అధికార దుర్వినియోగాలు క్షేత్రస్థాయిలో నిలదీసి ప్రజల దృష్టికి తీసుకురావాలని గాజువాక నియోజవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ,రాష్ట్ర పార్టీ కార్యదర్శి 87 వ వార్డు కార్పొరేటర్ బొండ జగన్ నాయకులు కోరారు. మంగళవారం పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన వార్డు కమిటీలు రాష్ట్ర జిల్లా పార్టీ నాయకులతో ముఖ్య సమస్య నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా కార్పొరేటర్లు అండతో వార్డు స్థాయిలో వివిధ అక్రమాలు జరుగుతున్న వాటిని నివారించడంలో జోనల్ కమిషనర్ ఇతర అధికారులు తీవ్రంగా వైఫల్యం చెందారని అన్నారు. ఇదేమి కర్మ, బాదుడే బాదుడు వంటి కార్యక్రమాలు వార్డులో విస్తృతంగా నిర్వహించి వైసిపి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎస్ రతన్కాంత్, రాష్ట్ర టిఎన్టిసి ప్రధాన కార్యదర్శి విల్లా రామ్మోహన్ కుమార్, కోగంటి లెనిన్ బాబు, జిల్లా పార్టీ కార్యదర్శులు కల్లేపల్లి శ్రీనివాస్, వర్మ గోమాడ వాసు,సింగూర్ అనంత్, చెరుకూరు నాగేశ్వరరావు,గాజువాక నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు వార్డు అధ్యక్షులు బలగా బాలు నాయుడు,64 వార్డ్ అధ్యక్షులు కోవిరి హరికృష్ణ, 75 వ వార్డు రట్టి వాసు,71 వ వార్డు పప్పు శంకర్రావు,74 వ వార్డ్ జాజులు గంగరాజు ,75 వ వార్డు నమ్మి అప్పారావు,86వ వార్డు అధ్యక్షులు మాడిసి కనకరాజు, 87వ అధ్యక్షులు బెల్లంకొండ రాజన్ రాజు, 69వ డించార్జ్ అక్కిరెడ్డి శీను,78 వ వార్డు అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## బాక్సర్ వాకాడ రేష్మ యాదవ్ కు ఆడారి ఆనంద్ అభినందనలు

గాజువాక (విజయభాను న్యూస్ ): గత నెల పూణేలో జరిగిన ఇంటర్నేషనల్ బాక్సింగ్ పోటీల్లో 50 నుండి 60 కేజీల విభాగంలో జరిగిన పోటీల్లో రేష్మ యాదవ్ కు బంగారు పతాకం లభించింది. ఈ సందర్భంగా పశ్చిమ వైకాపా సమన్వయ కర్త, విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ మంగళవారం తన కార్యాలయం వద్ద జరిగిన అభినందన కార్యక్రమంలో రేష్మ కు పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. మరిన్ని పథకాలు సాధించి రాష్ట్రానికి దేశానికీ పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేష్మ తండ్రి వాకాడ సన్నీ యాదవ్, చెల్లి ప్రవల్లిక, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కవి సమయం

### సృష్టి రహస్యం

జననం మరణమైనా
శాశ్వతం అశాశ్వతమైనా
కొటీశ్వరుడు భిక్షకుడైనా
చక్రం తిప్పే నాయకుడు
పదవిచ్యుతుడై ఒంటరివాడైనా
పండుబీజమైనా
ఆకులు రాలి చెట్లకు ఎరువైనా
బిందువు వానైనా

స్త్రీ పురుష సమాగమం
బీజోత్పత్తికి అంకురమైనా
కోయిల మధుర గానమాలపించినా
అంతా సృష్టిలో అంతర్భాగమే
సృష్టికి ఎదురీదక
ఫలితాలను సంతృప్తుడై
ఆస్వాదించడమే కర్తవ్యం

కవిత రచన :
సి. ప్రతాప్

## పంచాంగం

మాసం : వైశాఖం, పంచమి మ. 3.25 పూర్వాషాడ సా. 5.57 వ.ఉ. 5.51 వరకు వ.రా. 1.25ల 2.55

బుధవారం 10-05-2023

a **మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయా లకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. b **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. C **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. d **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. e **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. f **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. g **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. h **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. i **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. j **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. k **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. L **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో లౌక్యం అవసరం. నూతన పెట్టుబడులు, లీజు, ఏజెన్సీలు లాభిస్తాయి.

# పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కధలు



## సంకీర్తన

**భారత** దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్ధం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవిం చాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్మడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుంది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుండేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

## రైతు కన్నీళ్లలో ఈ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం



కాకినాడ : రైతు పెడుతున్న కన్నీరులో ఈ వైకాపా ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమంటూ కాకినాడ టిడిపి నేతలు విమర్శించారు. కురిసిన వర్షాలకు రైతులను ఆదుకోకుండా వారిని ఎన్నో విధాలుగా బాధలు పెడుతున్నారంటూ మంగళ వారం కాకినాడ నగర టిడిపి ఆధ్వర్యంలో కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి ఎన్నికల తహశీల్దార్ సిహెచ్ లక్ష్మీప్రసన్నకు వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా నగర టిడిపి అధ్యక్షుడు మల్లిపూడి వీరు మాట్లాడుతూ కురిసిన వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకోవాలని కోరుతూ తమ టిడిపి అధినేత చంద్రబాబు పోరాటం ద్వారా అధికార వైకాపా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. ఈనెల 12వ తేదీ లోగా రైతు వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని చంద్రబాబు హెచ్చరించారని తెలిపారు. రైతులను ఏడిపించిన వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండదని దానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. రైతు వద్ద ఉన్న ధాన్యం కొనాలని, గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శీకోటి అప్పలకొండ, చింతలపూడి రవి, అన్సర్, బంగారు సత్యనారాయణ, జొన్నాడ వెంకటరమణ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## బాబానగర్ లో గడపగడపకు మన ప్రభుత్వం



రాజాం (విజయభాను న్యూస్) : పట్టణంలో బాబానగర్, ఈశ్వరనారాయణకాలనీ, నర్సునాయుడు కాలనీ గ్రామాల్లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కరపత్రాలు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, పొట్నూరు లక్ష్మణరావు, గొర్లె బ్రదర్స్, వంజరాపు విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు, మెప్మా టీఎంసీ రత్నం తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండలసమావేశం

రాజాం (విజయభాను న్యూస్) : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సాదారణ సమావేశం జరిగింది. ఎంపీపీ లావేటి సులోచన అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ లు పాల్గొని మాట్లాడారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతీ సంక్షేమ పథకం అర్హుడుకి అందాలని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమాన్ని నడిపించాలని తెలిపారు. ఈసందర్భంగా కంచరాం సర్పంచ్ అప్పలనాయుడు ఆ గ్రామ సచివాలయ ఎలక్ట్రికల్ లైన్ మేన్ అందుబాటులో ఉండడం లేదని ఆరోపించారు. నందబలగ సర్పంచ్ ఈశ్వరరావు మాట్లాడుతూ వెలుగు సిబ్బంది తమకు నచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ బండి నర్సింహులు, వైస్ ఎంపీపీలు యాలాల సునీత, నక్క వర్షిణిలు, పీఏసీఎస్ అధ్యక్షులు వాకముల్ల చిన్నంనాయుడు, ఎంపీడీఓ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## 12న రాజాంలో మెగా జాబ్ మేళా

రాజాం (విజయభాను న్యూస్) : నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్ సంస్థలు, పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో మే 12వ తేదీన రాజాం నియోజకవర్గ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళా కు సంబంధించిన పోస్టర్లను స్పందన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాకుళం రోడ్డులో వరుణ్ షోరూం ఎదురుగా వున్న ప్రభుత్వ ఐ.టి.ఐ.లో యీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎస్.ఎస్.సి., ఇంటర్, ఐ.టి.ఐ., డిప్లొమా, డిగ్రీ, బి.టెక్ విద్యార్హతలు కలిగిన వారంతా ఈ జాబ్ మేళా కు హాజరు కావచ్చని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఉదయం 9 గంటల నుంచి జాబ్ మేళాకు తమ రెస్యూం, అర్హత నిర్ధారణ కోసం తగిన ధ్రువ పత్రాలతో హాజరు కావాలని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డి.ఆర్.ఓ. ఎం.గణపతి రావు, కే.ఆర్.ఆర్.సి. డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఎస్.డి.సి.లు పద్మలత, సుదర్శన దొర, ఏ.పి.ఎస్.ఎస్.డి.సి. జిల్లా మేనేజర్ గోవింద రావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సబ్బవరం గ్రంథాలయంలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు




సబ్బవరం, (విజయభాను న్యూస్) : మండల కేంద్రంలోని స్థానిక సబ్బవరం శాఖా గ్రంథాలయంలో మంగళవారం వేసవి శిక్షణా శిబిరం కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయం అధికారి వి శిరీష ఆధ్వర్యంలో విద్యార్థిని ,విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వి శిరీష మాట్లాడుతూ గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో వంగలి పాఠశాల సోషల్ టీచర్ పాణి, 40 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

### వివిధ సంస్థలకు, ఎన్జీవోలకు, స్థానిక సేవ సంఘాలకు పిలుపునిచ్చిన నగర మేయర్

### చలివేంద్రాన్ని ప్రారంభించిన నగర మేయర్ గొలగాని

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి వివిధ సంస్థలకు, ఎన్జీవోలకు, స్థానిక సేవా సంఘాలకు స్వచ్ఛందంగా చలివేంద్రాలని ఏర్పాటు చేయాలని నగర మేయర్ పిలుపునిచ్చారు, తూర్పు నియోజకవర్గం కిన్నెర, కామేశ్వరి థియేటర్ల నందు జననేత పత్రిక సంపాదకులు దాసరి శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి చలివేంద్ర కేంద్రాన్ని నగరం మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా వేసవి మండుటెండలో దాహార్తిని తీర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జననేత పత్రిక సంపాదకులు దాసరి శివకుమార్ ని అభినందించారు. ఈ యొక్క చలివేంద్రాన్ని పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకొని విపరీత వేసవి కాల వేడిమిలో అందరూ అనారోగ్య బారిన పడకుండా ఉండాలని పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్లు, బాటసారులకు, ప్రయాణికులుకు, దప్పిక తీర్చిన వాళ్ళు అవుతారు అని అన్నారు.




అనంతరం అక్కడికి విచ్చేసిన వారికి మజ్జిగను పంపిణీ చేశారు.

## ప్రతి గడపలోనూ సంక్షేమం

### పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి..



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్. పాడేరు.. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గడపలోనూ సంక్షేమ ఫలాలతో గిరిజనుల ముఖాల్లో చిరునవ్వు కనిపిస్తుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. చింతపల్లి మండలం పెదబరడ సచివాలయం పరిధిలో చినబరడ, పెదబరడ, రాజుపాకలు, సిరిపురం, మడిగుంట, తెరపల్లి, లబ్బర గొంది గ్రామాలలో మంగళవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు తెలియజేసిన సమస్యల పరిష్కారానికి చొరవ చెప్పారు. అర్హత ఉండి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాల స్పందన వారి వివరాలు తీసుకొని సచివాలయ సిబ్బందికి అందజేసి వాటికి పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఇంతకుముందు ఈ ఎన్నడూ చూడని గడపల్లో కూడా ఈరోజు జగనన్న పాలనలో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే జగనన్న పాలనలో సంక్షేమ పాలనా సంస్కరణలు చారిత్రాత్మకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 187 గడపలను శాసనసభ్యులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనుషా దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్ , ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, ఎంపిటిసి లోవరాజు, సర్పంచ్ గోపాల్, గొంది పాకలు ఎంపీటీసీ మోహనరావు, అరకు పార్లమెంటు కార్యదర్శి పాంగి గుణబాబు, సచివాలయ కన్వీనర్లు తిరుపతి,

కోటేశ్వరరావు, గృహ సారథి పొట్టిక పుష్ప, మాజీ సర్పంచ్ బోయిన సత్యనారాయణ, మాజీ ఎంపీపీ ఉల్లి లక్ష్మయ్య, కో ఆప్షన్ మెంబర్ నాజర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

## వీది శునకాలకు వైద్యం అందించండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్. పాడేరు.. చర్మ వ్యాధులతో బాధపడే శునకాలకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో పాడేరు మండలం పశు వైద్యులు, పశు సంవర్ధక సహాయకులతో సమావేశం నిర్వహించారు. శునకాలకు పశువుల ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న మందుల నిల్వలపై అడిగితెలుసుకున్నారు. శునకాలకు వైద్యం అందించడానికి అవసరమైన మందులు కొనుగోలు చేయడానికి నిధులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ చెప్పారు. ముందుగా పాడేరు మండలంలో చర్మ వ్యాధులు, ఇన్ఫెక్షన్లతో బాధపడే శునకాలకు వైద్య సేవలందించాలని అన్నారు. అనంతరం మిగిలిన మండలాల్లో అమలు చేస్తామన్నారు.ఈ సమావేశంలో వంట్లమామిడి పశువైద్యాధికారి డా. రాజీవ్ కిషోర్, హుకుంపేట పశువైద్యాధికారి డా. చరణ్, లైపాక్ అసిస్టెంట్ రమణ, పాడేరు మండలం పశు సంవర్ధక సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 3వ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) :మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 3వ జోన్(ఆశీలుమెట్ట) పరిధిలో ఖాళీ గా ఉన్న దుకాణాలు, కళ్యాణమండపంలకు తేదీ.17-05-2023న బుధవారం ఉదయం 11.00 గం. లకు జోన్-3 జోనల్ కార్యాలయం, ఆశీలుమెట్ట, విశాఖపట్నం నందు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ జె విజయలక్ష్మి తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు బహిరంగ వేలంపాటలో పాల్గోనవలసినదిగా కోరడమైనది. సంబందిత వివరములకు జివిఎంసి, 3వ జోనల్ కార్యాలయం పనివేళలో సూపరింటెండెంటు ను రెండు దినములలోగా సంప్రదించవలసినదిగా కోరడమైనదని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

### జి ఓ నెంబర్ 71ను ప్రతి లబ్ధిదారుడు

## సద్వినియోగం చేసుకోవాలి

### -ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక (విజయభాను న్యూస్) : ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు హౌస్ కమిటీ, ఎపిఐఐసి , కర్ణవానిపాలెం భూములు, ఫార్మాసిటీ సమస్యలను పరిస్కారం చూపిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి కు గాజువాక ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గాజువాక టి ఎన్ ఆర్ ఫంక్షన్ లో హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు తప్పుడు పట్టాలు ఇచ్చి గాజువాక ప్రజలను మోసం చేసిందని అన్నారు. సమస్య పరిస్కారం వైకాపా ప్రభుత్వంతో సాధ్యం అయ్యిందని అన్నారు. జివో నంబరు 71 ను ప్రభుత్వం విడుదలచేసిందని, హౌస్ కమిటీలో వున్న ప్రతి లబ్ధిదారుడు అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హస్ కమిటీలో వున్న భూములకు రిజిస్ట్రేషన్లు, ఋణాలు, క్రయవిక్రయాలకు జరుగుతాయని తెలిపారు. ఎపిఐఐసి భూములు రైతులు కూడా లబ్ధిదారులను గుర్తించే చర్యలు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఫార్మాసిటీ కాలనీ నిర్వాసితుల మ్యారేజ్ మేజర్స్ కు పట్టాలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. టిటిడి చైర్మెన్ వైవి సుబ్బారెడ్డి చేతులు మీదుగా పట్టాలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. అగనంపూడి కర్ణవానిపాలేం నిర్వాసితులకు స్టీల్ ప్లాంట్ పునరావాసం కల్పించలేదని, 119 లబ్ధిదారులకు త్వరలో పట్టాలు పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెలిపారు. దశాబ్ధాలుగా తీరని సమస్య ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఒక్కసారిగా నాలుగు సమస్యలు పరిష్కారంచేసారన్నారు.ఈ కార్యక్రమమంలో గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, తిప్పల వంశీరెడ్డి,రాజాన రామారావు, మార్టుపూడి పరదేశి కోమటి శీను,పల్లా చినతల్లి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొన్న కళాశాల విద్యార్థి గణ విజయం

### విద్యార్థిని సత్కరించిన గొన్న కళాశాల కార్యదర్శి గొన్న హేమ చందు నాయుడు




పరవాడ :-గొన్న కళాశాల విద్యార్థి ఏపీ సీఎం కప్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో బ్రొంజ్ మెడల్ సాధించారు. ఈ విద్యార్థి భార్గవ్ రాజ్ గుప్తా.. గొన్న కళాశాల లో బీటెక్ తృతీయ సంవత్సరం ( మెకానికల్) చదువుతున్నారు. ఈ మేరకు గొన్న కళాశాల సెక్రటరీ గొన్న హెంచంద్ నాయుడు మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థి ఇంత ఘన విజయం సాధించడం మాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని కళాత్మక పోటీల్లో పాల్గొని కళాశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. కళాశాల యాజమాన్యం విద్యార్థి భార్గవ్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి ఎస్ ఎన్ మూర్తి, విభాగ అధిపతులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## గిడ్డి ఈశ్వరి ని విమర్శించే స్థాయి, హక్కు నాకు ఉంది

**- ఎవరి స్థాయి ఏంటో ముందు మీరు తెలుసుకోండి.**
**- మీ స్థాయి ఏమిటో ముందు మీరు కూడా గుర్తు పెట్టుకోండి.**
**- టీడీపీ నేతలకు ఏఎంసీ చైర్ పర్సన్ జైతి రాజులమ్మ ఘాటు సమాధానం**



(అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు మండలం), విజయభాను న్యూస్ : గిడ్డి ఈశ్వరి ని విమర్శించే హక్కు నాకు లేదని కొంతమంది టీడీపీ నేతలు అంటున్నారు.

ఆమెను విమర్శించే హక్కు నాకు మాత్రమే ఉంది ..అది ముందు మీరు తెలుసుకోండి అని ఏఎంసీ చైర్ పర్సన్ జైతి రాజులమ్మ కొయ్యూరు మండల టీడీపీ నేతలు కు సమాధానం ఇచ్చారు. ఆమె ఎమ్మెల్యే గా గెలిచింది టీడీపీ పార్టీలో కాదని, వైసీపీ పార్టీ తరపున పోటీ చేసి గెలిచారని,ఆమె గెలుపు కోసం కష్టపడి పని చేసింది మేము.. మీరు కాదని ఘాటుగా స్పందించారు.

ఆమె తన స్వప్రయోజనాల కోసం మా వైసీపీ పార్టీ నుండి కష్టపడిన వారికి కూడా తెలియజేయకుండా మీ టీడీపీ పార్టీ కి జంప్ అయ్యారని అన్నారు. అలాంటప్పుడు ఆమెను ప్రశ్నించే హక్కే కాదు.. నిలదీసే హక్కు కూడా నాకు ఉందని అన్నారు.

అయినా నా గురించి మాట్లాడే అర్హత మీకు లేదు..మీలాంటి వాళ్ళకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదని స్పష్టం చేశారు. నా గురించి ఇచ్చిన స్టేట్మెంట్ లో ఉన్న ఫోటోలో గిడ్డి ఈశ్వరి ఉన్నారు కనుక ఏమైనా రాజకీయంగా ఆమెతోనే ఉంటుంది తప్ప మేము మండల నాయకులం అని చెప్పుకొని తిరిగే కొంతమంది మీలాంటి టీడీపీ నేతలకు నేను సమాధానం చెప్పాల్సిన పని లేదని ఏఎంసీ చైర్ పర్సన్ జైతి రాజులమ్మ అన్నారు.

మీ తాటాకు చప్పుడుకు భయపడేది లేదని ఆమె అన్నారు.

## ఉరిపోసుకుని వ్యక్తి మృతి



భీమునిపట్నం : విజయ బాను న్యూస్ : ఉరిపోసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన భీమిలి మండలం లో జరిగింది. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం మండలం లోని ఉప్పాడ గ్రామంలో ఉంటున్న బత్తిన మహేశ్వర్రావు(60) సోమవారం మధ్యాహ్నం ఉరివేసుకోని చనిపోయారు. కాగా వీరి బంధువులు మృతుని అన్నయ్య కుమారుడు చేపల దిబ్బడిపాలెం కు చెందిన బత్తిన వెంకటేష్ కు ఈ విషయం చెప్పగా అతడు సంఘటనస్థలానికి చేరుకున్నారు. అనంతరం భీమిలి ఫోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. మృతునికి కొడుకు,కూతురు ఉన్నట్లు పోలీసులు చెప్పారు. వీళ్ళు రాజమండ్రి లో ఉన్నారనీ,కుమార్తె కు వివాహం అరమయిపోయిందనీ, ఁమారుడు జాబ్ చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ది బెస్ట్ ఉమెన్ ఫ్యాకల్టీ అవార్డుకు ఎంపికైన తెలుగు అధ్యాపకులు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : స్థానిక ఎస్ వి ఎల్ ఎం ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ సిహెచ్ జ్యోతి "ది బెస్ట్ ఉమెన్ ఫ్యాకల్టీ" అవార్డుకు ఎంపికయ్యారనీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల తెలిపారు. ఈ అవార్డు చెన్నై గ్రాబ్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తమిళనాడు ఆధ్వర్యంలో ప్రధానం చేశారనీ చెప్పారు. ఈ అవార్డును ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో సేవ, నైపుణ్యం, ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి అవార్డును ప్రధానం చేస్తారనీ, ఈ సంవత్సరం ఎంపికైన వారిని చెన్నైలో అవార్డు ప్రధాన ఉత్సవంలో ప్రశంసా పత్రం, జ్ఞాపికతో సత్కరించారనీ అన్నారు. తమ కళాశాల అధ్యాపకురాలు ఈ అవార్డును పొందడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల, కళాశాల అధ్యాపక సిబ్బంది తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ సిహెచ్ జ్యోతిని ప్రత్యేకంగా అభినందించారు.

## త్రాగు నీరు గురించి గాలిపాడు గ్రామస్తులు మోకాలపై కూర్చొని నిరసన

**- గాలిపాడు గ్రామ సమస్యలు గాలిలో..!**
**- ఎన్నేళ్లు ఊటనిరు త్రాగి బ్రతకాలి మోక్షం లేదా..!**



అనంతగిరి-విజయభాను న్యూస్ : అయ్యా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గారు మా గిరిజన ప్రజలు కష్టాలు మీ వరకు వస్తున్నాయో లేదో తెలియడం లేదు, మీకు చేతులు ఎత్తి మోకాలు పై కూర్చొని మొక్కుతున్నాం,మీ వద్దకు వచ్చి నేరుగా మీతో మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నాం,మీ అధీనంలో ఉన్నా మండల అధికారులు ఏ ఒక్కరోజు గిరిజన గ్రామలలో జీవిస్తున్న గిరిజన ప్రజలు అవసరాలు తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నారా లేదే, స్వాతంత్రవచ్చి 70సంవత్సరాలు దాటుతున్నాగిరిజన ప్రజలకు త్రాగునీరు ఇవ్వలేని స్థితిలో మనప్రభుత్వాలు ఉన్నాయి మండలంలో గుమ్మకోట పంచాయతీ గాలిపాడు గ్రామంలో 16గిరిజన కుటుంబలు నివసిస్తున్నారు,ప్రధాన సమస్యలు మంచి నిరులేక వేసవిలో విలవిలాడుతున్న ఎవరు పట్టించు కోరే,వర్షం పడితే ఊట నిరు ఊరుతు ఉంటుంది,అ నిరు త్రాగుతు ఉంటున్నాం, వేసవిలో నరకయాతన పడుతున్నాం ని అ ఊట నిరు ఎండి పోతే చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితి,కలెక్టర్ గారు మా గాలిపాడు గ్రామ ప్రజలు దాహం తీర్చే విదంగా ప్రయత్నం చేయాలిని,గాలిపాడు గిరిజన ప్రజలు ఆవేదన వ్యక్తపరచడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శాంతి, జగ్గమ్మ, శైలు, రాములమ్మ, స్వాతి, చిన్న, మల్లయ్య, పెద్దులు, చిన్నం రాజు, అప్పన్న పాల్గొన్నారు.

## భీమిలీ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్.జనార్ధన రావు



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : బారసోసియేషన్ న్యాయవాదుల ఎలక్షన్ 2023-24 గాను మంగళ వారం భీమిలీ బార్ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్య క్షునిగా ఎన్. జనార్ధన రావు, వైస్ ప్రెసిడెంట్ కె. మంజుల, జాయింట్ సెక్రటరీగా బోర సూర్యప్రకాశ్ రెడ్డి, కార్యదర్శిగా నమ్మి సూరిబాబు కోశాధికారిగా ముమ్మిడిశెట్టి సునీల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా బి అప్పలరాజు, వి అరుణ కుమారి, వై నర్సింగరావు లు ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు గౌతమ్ పోలిశెట్టి వెంకటేష్ తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

## వాహనాలు తనిఖీలో భాగంగా గంజాయి, పట్టుకున్న అనంతగిరి యస్ ఐ కె. రాము



అనంతగిరి విజయభాను న్యూస్ : బుధవారం అనంతగిరి మండలంలో అనంతగిరి ప్రభుత్వం జూనియర్ కాళాశాల మెయిన్ రోడ్డు వద్ద అనంతగిరి పోలీసు వారు వాహనం తనిఖీ చేస్తుండగా ఒరిస్సా నుండి అనంతగిరి మీదుగా విశాఖపట్నంకు 8 కేజీల గంజాయి తీసుకెళ్తుండగా నలుగురు వ్యక్తులు 2 స్కూటీ మీద వస్తుండగా ...

అనంతగిరి ఎస్ఐ కె, రాము, వారిని పట్టుకుని కేసు నమోదు చేసి, ఆ నలుగురు వ్యక్తులను విశాఖపట్నం కి చెందిన సూరిశెట్టి అజయ్ ప్రవరాఖ్య, కర్రీ దీపక్ శ్రీను, గౌరిజిల్ల డానియల్ రాజ్, చిన్ని సుమంత్ లకు అరకు (%జీఖీజవీ%) జెఎఫ్ సి ఎం మెజిస్ట్రేట్ గారి వద్ద హాజరుపరిచ్చి రిమాండ్ కి పంపించడం జరిగింది

## నిరాశ నుండి సంతోషం వైపుకు చిన్నారి లక్ష్మి ప్రయాణం

**కోరమాండల్ ఆసుపత్రి వారి అద్భుతమైన చికిత్స**

**కాకినాడ, విజయభాను న్యూస్ :** కాకినాడ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని లక్ష్మి వర్షిత పాఠశాల నుంచి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు కాలు ఎముకకు గాయమవడం చేత కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆమె గాయం గురించి ఆమె తల్లిదండ్రులు చాలా ఆందోళన చెందారు మరియు కాకినాడలోని ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిని సంప్రదించారు. సంప్రదింపుల సమయంలో, ఆమె ఫైబులా కండైల్ మరియు టిబియల్ కండైల్ యొక్క దిగువ భాగంలో పగులుకు గురైందని వైద్యులు గుర్తించారు, ఇది బహుళ పగుళ్లకు దారితీసింది, వైద్యులు విరిగిన శకలాలు శస్త్రచికిత్స ద్వారా స్థిరీకరించాలని సూచించారు.

వైద్యుల సూచన మేరకు లక్ష్మి తల్లిదండ్రులు శస్త్రచికిత్స చేయించారు. అయితే, శస్త్రచికిత్స ఆశించిన విధంగా ఫలవంతం కాలేదు, దాని వల్ల లక్ష్మి మంచానికి పరిమితమై బడికి వెళ్లలేకపోయింది. తిరిగి లక్ష్మిని పరీక్షించిన వైద్యులు మరో శస్త్రచికిత్స చెయ్యాలని సూచించారు, అయితే లక్ష్మి తల్లిదండ్రుల ఆర్థిక స్తొమత దానికి సహకరించలేదు.ఈ సమయంలో ఇరుగుపొరుగు వారు లక్ష్మిని కోరమాండల్ వారి ఆసుపత్రి లో చూపించవలసిందిగా సలహా ఇచ్చారు. తల్లిదండ్రులు ఆమెను చక్రాల కుర్చీలో కోరమాండల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు.

అక్కడ వైద్యులు ఫిజియోథెరపీ మరియు వాడవలసిన మందులను సూచించారు.ఆసుపత్రిలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఎ.వి. జోసెఫ్ గారు ఆమె పరిస్థితి మెరుగయ్యేందుకు తగిన వ్యాయామాలను మరియు నడక సూచించారు. నెల రోజుల వ్యవధిలో తమ బిడ్డ తన మోకాలిని నెమ్మదిగా వంచగలగడం చూసి తల్లిదండ్రులు సంతోషించారు. అదే సమయంలో జనరల్ మెడిసిన్ ఎండి డాక్టర్ మురళీ కృష్ణ గారు మొదటి శస్త్రచికిత్స తర్వాత గాయం పూర్తిగా నయమవ్వలేదని గుర్తించి దానికి తగిన మందులను సూచించారు. అదే విధంగా గాయానికి ప్రతిరోజూ కట్టు కట్టాలని నర్సుకు సూచించారు.

కోరమాండల్ ఆసుపత్రిలో చేరిన కొద్ది రోజుల్లోనే, గాయంతో వీల్‌ఛైర్ పాలైన లక్ష్మి తన కాళ్లతో తిరిగి నడవడం , కూర్చోవడం, మోకాళ్ళు వంచడం మొదలు పెట్టింది.

రెండు నెలల తర్వాత కూతురు పూర్తిగా కోలుకోవడంతో లక్ష్మి తల్లి చాలా సంతృప్తి చెందింది.

తన బిడ్డను తిరిగి నడవగలిగేలా చేసిన కోరమాండల్ ఆస్పత్రి సిబ్బందికి కన్నీటి (ఆనంద భాష్పాల) ద్వారా మనస్ఫూర్తిగా తన కృతజ్ఞతలు తెలిపింది


## వెన్నెల పాలెం లో గడపగడపకు మన ప్రభుత్వం

**ఎమ్మెల్యేకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం**



పరవాడ, విజయభాను న్యూస్ : పరవాడ మండలం రెండో రోజు వెన్నలపాలెం పంచాయతీ లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వెన్నల పాలెం సచివాలయం పరిధిలో ముఖ్య అతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని పర్యటించారు. వీరికి ముందుగా వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, ఎంపీటీసీ వెన్నెల అరుణ కుమారి , మండల జే సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకు వెళ్లి వారికి ముఖ్యమంత్రి వర్యులు వై. ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నుండి అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని వివరిస్తూ ప్రతి అవ్వకు ప్రతి అక్కకు చెల్లెమ్మలకు ఉన్న కష్టాలను తెలుసుకోవడం జరిగింది. గడిచిన నాలుగేళ్లలో కోట్ల రూపాయలు వెచ్చించి, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు కు శ్రీకారం చుట్టడం జరిగింది అన్నారు. అర్హత కలిగిన ప్రజలకు సంక్షేమ పథకాల అందించడం గ్రామాలలో ప్రజలు కోరుకుంటున్న మౌలిక సదుపాయాలను కల్పించడమే అజెండాగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం అని, జగన్మోహన్ రెడ్డి ప్రజలకు, పేదలకు అన్ని విధాలా అండగా నిలిచి, సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్నారు. ప్రజలు కోరుకుంటున్నా అభివృద్ధి ప్రభుత్వం అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా సంపూర్ణంగా అందించడం జరుగుతుంది. ప్రజలందరూ తమకు అందే జగనన్న సంక్షేమ పథకాలు పట్ల ఎంతో సంతోషంగా వున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఇసిసభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పెందుర్తి నియోజకవర్గ ఇంచార్జి అన్నంరెడ్డి అజయ్ రాజ్ , మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్ములు, నాయుడు పాలెం సర్పంచ్ కుండ్రాపు వరలక్ష్మి సీతారామయ్య, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, పి. బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, వై.సి.పి నాయకులు వెన్నెల సింహాద్రి,కుండ్రాపు తాతజి,నందవరపు శ్రీను, బొంది అచ్చిబాబు, యమహా నాయుడు, పైల రేగరావు, బండారు కృష్ణ బాబు, పరవాడ ఎంపీడీఓ హేమ సుందరరావు, ఈ ఓ ఆర్ డి పద్మజ , ఏపీ ఎంకనకమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ షణ్ముఖ, మండల విద్యాశాఖ అధికారిని సునీత,హౌసింగ్ ఏ.ఈ రెడ్డి , మండల వ్యవసాయ అధికారిని చంద్రవతి, ఆర్ఇసిఎస్ ఏయి సాయి, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి,సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ రోడ్డును కబ్జా చేసి మరి వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులపై తక్షణం చర్యలు చేపట్టాలి




విశాఖపట్నం, విజయభాను న్యూస్ : విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు పరిధిలో గాజుల వీధి ప్రాంతంలో జీవీఎంసీ మురుగునీరు పారే కాలువలను జీవీఎంసీ రోడ్డును కబ్జా చేసి మరి వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులపై తక్షణం చర్యలు చేపట్టాలని గాజుల వీధి ప్రాంతంలో వెనకాల నివసిస్తున్న ఆ రెండు వేల మందికి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తూ స్కూల్ ఆటోలకు అంబులెన్సుకు కూడా కనీసం దారి ఇవ్వని వ్యాపారులపై మురుగునీరు కాలువలను కబ్జా చేస్తున్న వ్యాపారులపై తగిన కఠిన చర్యలు చేపట్టాలని స్థానిక 35 వ వార్డ్ వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ గారు జీవీఎంసీ గౌరవ నగర మేయర్ గారికి కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.

## క్రాష్ డే నిర్వహించిన స్కోడా ఆటో ఇండియా

విశాఖపట్నం: ఆటో ఇండియా తన కష్టమర్ల భద్రత విషయానికి వస్తే భద్రతపై ముమ్మర చర్యలను ఇకపై కూడా కొనసాగించనున్నట్లు ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా క్రాష్ పరీక్షలు, భద్రతతో 50 ఏళ్ల వారసత్వాన్ని స్కోడా ఆటో కలిగి ఉందనీస్కోడా ఆటో ఫోక్స్ వ్యాగన్ ఇండియా, సేల్స్, మార్కెటింగ్, డిజిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ క్రిస్టియన్ కాహ్నా వాన్ సీలెన్ చెప్పారు.స్కోడా 100 ఎల్ అనేది 1972లో మాజీ చెకోస్లోవేకియాలోని ప్రేగ్-రుబినేలో డాక్యుమెంట్ చేయబడిన మొదటి క్రాష్ టెస్ట్ అని, ప్రస్తుతం, కంపెనీ ప్రపంచ స్థాయి, అత్యాధునిక పాలిగాన్ పరీక్షా కేంద్రాన్ని యుహెల్ నైస్ లో కలిగి ఉందన్నారు. దీనికి ఆటోమోటివ్ టెస్టింగ్ టెక్నాలజీ ఇంటర్నేషనల్ ట్రేడ్ జర్నల్ ద్వారా 2020 సంవత్సరంలో క్రాష్ లాబొరేటరీ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించిందనీ, . 2008 నుండి ప్రతి గ్లోబల్ స్కోడా కూడా యూరో ఎన్ సీ ఏ పీ చే 5 స్టార్ గా రేట్ చేయబడిందన్నారు.

# లివర్ చెడిపోయేందుకు ముఖ్య కారణాలివే..!




మన శరీరంలో లివర్ అత్యంత పెద్దదైన అవయవం. ఇది చేసే పనులు ఎంతో ముఖ్యమైనవి. మనం తిన్న ఆహారాన్ని జీర?ం చేయాలన్నా, శరీరానికి శక్తి సరిగ్గా అందాలన్నా, విష పదార్థాలు బయటికి వెళ్లాలన్నా లివర్ ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అయితే నేటి తరుణంలో మనం తింటున్న అనేక ఆహార పదార్థాలు, పలు వ్యాధులు, అలవాట్లు లివర్ చెడిపోవడానికి కారణమవుతున్నాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. చక్కెర లేదా తీపి అధికంగా ఉన్న ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బ తింటుంది. చక్కెరను అతిగా తింటే అది శరీరానికి ఉపయోగం కాదు సరికదా, అది మొత్తం లివర్‌లోనే పేరుకుపోయి కొవ్వుగా మారుతుంది. దీంతో కొంత కాలానికి లివర్ పనితీరు మందగించి అది చెడిపోతుంది.

2. నేటి తరుణంలో ఆహార పదార్థాలను రుచిగా అందించడానికి వాటిలో మోనోసోడియం గ్లుటమేట్ అనే పదార్థాన్ని ఎక్కువగా కలుపుతున్నారు. దీంతో ఈ పదార్థం ఉన్న ఆహారాన్ని తిన్నప్పుడు అది మన శరీరంలోకి ఎక్కువగా చేరుతోంది. దీని ప్రభావం ఎక్కువగా పడడంతో లివర్ చెడిపోతోంది.

3. విటమిన్ ఎ ఉన్న ఆహారం తీసుకుంటే కంటి సంబంధ సమస్యలు ఉండవని అందరికీ తెలిసిందే. అయితే ఈ విటమిన్ శరీరంలో మోతాదుకు మించినా దాని ప్రభావం లివర్‌పై పడుతుందట. దీంతో లివర్ ఆరోగ్యం నాశనమవుతుందట.

4. కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం వల్ల కూడా కాలేయం త్వరగా చెడి పోతుంది. కూల్ డ్రింక్స్ లో ఉండే పదార్థాలు కాలేయాన్ని పని చేయకుండా చేస్తాయి.

5. ఉప్పు ఎక్కువగా తినడం వల్ల శరీరంలో ద్రవాల శాతం అధికంగా పెరుగుతుంది. దాంతో కాలేయ సంబంధిత వ్యాధులు వస్తాయి. ఉప్పువల్ల రక్తపోటు కూడా వస్తుందనే విషయం తెలిసిందే.

6. చిప్స్ వంటి ఆహార పదార్థాలను ఎక్కువగా తిన్నా వాటిలో ఉండే విషపూరితమైన పదార్థాలు లివర్ ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతాయి. కాబట్టి వాటికి కూడా దూరంగా ఉండడం మంచిది.

7. అధిక బరువు ఉన్నవారు కూడా లివర్ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. శరీరంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతే ఫ్యాటీ లివర్ డిసీజ్ వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కొన్ని సందరాల్లో లివర్ ఫెయిల్ అవుతుంది కూడా.

8. డయాబెటిస్ సమస్యతో బాధపడే వారికి లివర్ వ్యాధులు వచ్చే అవకాశం 50 శాతం వరకు ఉంటుంది.

9. ఉప్పు ఎక్కువగా తింటే దాంతో బీపీ పెరిగి అది ఫ్యాటీ లివర్ వ్యాధికి దారి తీస్తుంది. కనుక ఉప్పును చాలా తక్కువగా తినడం మంచిది.

10. యాంటీ డిప్రెస్సెంట్స్, మూడ్ స్టెబిలైజర్స్, కార్టికోస్టెరాయిడ్స్, పెయిన్ రిలీవర్స్ వంటి పలు రకాల మెడిసిన్‌లను దీర్ఘ కాలం వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది. డాక్టర్ల సిఫారసు లేకుండా సొంతంగా మందులను వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

11. క్యాన్సర్ చికిత్స కోసం చేసే కీమోథెరపీ వల్ల కూడా లివర్ చెడిపోతుంది.

12. హెపటైటిస్ ఎ, బి, సి వంటి వ్యాధులు వచ్చినప్పుడు సరైన సమయంలో స్పందించి చికిత్స చేయించుకోకపోయినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

13. పేగుల్లో ఇన్‌ఫెక్షన్లు ఏర్పడి అవి తీవ్రతరమైనా లివర్ చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది.

14. క్రిమి సంహారక మందులను వాడి పండించిన కూరగాయలు, పండ్లను తింటే వాటితో ఆ మందులు కూడా మన శరీరంలోకి వెళ్తాయి. అప్పుడు ఆ మందులు లివర్‌పై ప్రభావం చూపిస్తాయి.




# కళ్లకు వ్యాయామం తప్పనిసరి



**రోజంతా** ఆఫీసులో కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేయడం, ఇంటికి వచ్చాక టీవీకి అతుక్కుపోవడం లేదా ల్యాప్‌టాప్ ముందుకు కూర్చునే వారి సంఖ్య ఎక్కువే. అయితే ఈ విధంగా గంటల తరబడి కంప్యూటర్లు, టీవీల ముందు కూర్చోవడం వలన చిన్న వయసులోనే కళ్ల సమస్యలు ఏర్పడతాయి. కంప్యూటర్ నుంచి వెలువడే పవర్ వలన కళ్ల చూపు మందగించే ప్రమాదం ఉంది. కనుక కళ్ల కోసం కొంత టైమ్ కేటాయించాలి. కళ్ల సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే కళ్లకు అప్పుడప్పుడు కాస్తంత విశ్రాంతిని ఇస్తూ, చిన్న పాట వ్యాయామాలు చేయడం మంచిది. అవి ఎలా చేయాలో మీ కోసం. రెండు అరచేతుల్ని కలిపి రుద్దితే కొన్ని నిమిషాలకు వేడెక్కుతాయి. వాటిని కళ్లపై ఉంచండి. ఇలా చేస్తున్నప్పుడు కళ్లు తెరవకూడదు. కళ్లపై వెలుతురు పడకూడదు. ఇలా రోజులో కుదిరినప్పుడల్లా చేసి చూడండి. కళ్లకు హాయిగా అనిపిస్తుంది.

కంప్యూటరుపై పనిచేసే వారిలో చాలా మంచి కనీసం రెండు నిమిషాలు కూడా కళ్లు మూసి తెరవరు. దాంతో కళ్లు అలసిపోతుంటాయి. ఇలాంటి వారు తరచూ కనురెప్పల్ని మూసి తెరవడం ఓ అలవాటుగా మార్చుకోవాలి. ఇలా ఎన్ని ఎక్కువ సార్లు చేస్తే అంత మంచిది.

కంప్యూటరు ఎదురుగా కూర్చుని పనిచేసే వారు దూరంగా ఉండేవి చూడటంలో ఇబ్బందిపడతారు. దాన్ని అధిగమించాలంటే ప్రతి అర గంటకోసారి ఐదు సెకన్లు దూరంగా ఉండే వస్తువుల్ని చూడాలి. ఇది కళ్లకెంతో మేలు చేస్తుంది. ఇక కళ్లు బాగా అలసిపోయినట్లు అనిపిస్తుంటే, కాసిని నీళ్లు జిలకరించుకోండి. లేదా చన్నీళ్లతో కళ్లను తుడుచుకోండి. దీన్ని కళ్లపై ఉన్న ఒత్తిడిపోయి తాజాగా మారతాయి.

సౌకర్యంగా కూర్చుని చేతి బొటనవేలిని కంటికెదురుగా పెట్టుకుని దాన్న చూడాలి. తరువాత వేలిని దూరంగా ఉంచి మళ్లీ దృష్టిని దానిపై నిలపాలి. ఇలా కొన్ని నిమిషాలు చేస్తే కళ్లకు విశ్రాంతి లభిస్తుంది.

ఈ విధంగా చేయడం వలన కళ్ల చూపు సమస్యలు దరిచేరవని వైద్య నిపుణులు తేల్చి చెబుతున్నారు.

# క్యారెట్ వల్ల పొందే అదనపు ప్రయోజనాలు

**రోజూ** మనం తీసుకునే కూరగాయలలో ఎన్నో విటమిన్లు మన శరీరానికి లభిస్తున్నం దువల్లే మనం ఆరోగ్యంగా ఉండ గల్గుతున్నాం. ముఖ్యంగా చెప్పాలంటే వాటిలో క్యారె ట్‌ను మించింది మరొకటి లేదు. క్యారెట్‌లో ఎన్నో విటమిన్లతోపాటు మన జీవనాన్ని, ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్షణాలు పుష్కలంగా వున్నాయి. విటమిన్లు, ఖనిజాలు రెండింటి ఉత్తమ సమతౌల్యంగల కూరగాయ క్యారెట్. తాజా క్యారెట్‌లో మనశరీరానికి అత్యంత ముఖ్యంగా కావలసిన 12 ఖనిజ లవణాల సమతౌల్యాన్ని మనం ఇందులో చూడగలం. మితంగా ఉపయోగపడే పరిమాణ ములో క్యారెట్ విటమిన్ బి.సి.జి లను ఇస్తూ శరీరానికి అవసరమైన పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, సోడియం, మాంగనీస్, సిలికాన్, అయోడిన్ లతో పాటు సల్ఫర్, భాస్వరం, క్లోరిన్ వంటి ఖనిజాలను సరఫరా చేస్తుంది. అతి ఉత్తమమైన, సహజమైన కాల్షియం (సున్నం) చక్కటి సమతౌల్యాన్ని అద్భుతంగా ఇది ఇవ్వగలద. క్యారెట్ ప్రయోజనాలు మహిళ కంటే, పురుషులకే ఎక్కువగా ఉన్నాయడంలో ఆశ్చర్యం కలగక మానదు. ఎందుకంటే పురుషులు, రోజూ ఒక ఆపిల్ తినడం కంటే ఒక క్యారెట్ తినడం వల్ల గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు అంటారు.

పురుషులుతీసుకొనే ఆహారాల్లో మార్కెట్లో ఉండే అన్ని వెజిటేబుల్స్ లో కంటే క్యారెట్స్ లో అనేక ఆరోగ్యప్రయోజనాలున్నాయి. ఆ ప్రయోజనాలేంటని మనకు ఆశ్చర్యం కలగవచ్చు?క్యారెట్ లోని బీటాకెరోటిన్ స్త్రీలకు మాత్రమే కాదు, పురుషులకు కూడా అధిక ప్రయోజనాలను అంధిస్తుంది. ఆహారనిపుణల ప్రకారం, ఈహెల్తీ వింటర్ వెజిటేబుల్ ను కనీసం వారంలో రెండు సార్లు తీసుకోవాలని అంటున్నారు.

ఈ వింటర్లో ఎదురయ్యే అన్ని ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచే శక్తి సామర్థ్యం క్యారెట్స్ లో పుష్కలంగా ఉంది. క్యారెట్స్‌ను ముఖ్యంగా పురుషుల డైట్ లిస్ లో చేర్చుకోవడానికి ప్రధాన కారణాలేమిటి, వాటి ఆరోగ్యప్రయోజనాలేంటి అన్న విషయాన్ని తెలుసుకోండి. ప్రతి రోజూ క్యారెట్స్ ను తీసుకోవడం వల్ల పురుషులకు కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ ఉన్నాయి. ముఖ్యంగా, 30 ఏళ్ళ వయస్సు దాటిన పురుషులు వారి రెగ్యులర్ డైట్ లో క్యారెట్ ను తప్పనిసరిగా చేర్చుకోవాలి. కాబట్టి, పురుషులు డైట్‌లో క్యారెట్స్ తప్పనిసరి తీసుకోవాలి.

**వీర్యకణాలను మెరుగుపరుస్తుంది:** ఆరోగ్యనిపుణుల ప్రకారం క్యారెట్ లోని అనేక విటమిన్లు, మినరల్స్, కెరోటినాయిడ్స్ పురుషుల్లో వీర్యకణాల క్వాలిటీని మెరుగుపరచడానికి సహాయపడుతం దిని చెబుతున్నారు. కాబట్టి, ఫ్యామిలీ కోసం ప్రయత్నించే వారు వారానికొకసారి క్యారెట్స్ జ్యూస్‌ను తీసుకోవాలి.

**జీర్ణక్రియ:** క్యారెట్స్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది . పురుషులు ఎవరైతే, జీర్ణక్రియ సమస్యలతో బాధపడుతు న్నారో వారు, వారి రెగ్యులర్ ఆహారంలో రోజుకు రెండు సార్లు క్యారెట్స్ ను జోడించండి.

**స్టొమక్ డిజార్డర్:** పురుషులకు క్యారెట్స్ చాలా ఆరోగ్యకరం. పురుషుల్లో వచ్చే అన్నిరకాల డిజార్డర్స్ ను క్యారెట్స్ నివారిస్తుంది. పురుషుల్లో గ్యాస్ట్రిక్ సమస్యను చాలా తేలికగా నివారిస్తుంది.

**కొలెస్ట్రాల్ తగ్గించుటకు:** పురుషులకు క్యారెట్ యొక్క బెస్ట్ బెనిఫిట్, వారిలో కొలెస్ట్రాల్ ను తగ్గించాడానికి సహాపడుతుంది. ప్రతి రోజూ డిన్నర్ తర్వాత ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్ ను తీసుకోండి.

**కళ్ళ ఆరోగ్యానికి :** పురుషులకు ఈ వింటర్ వెజిటేబుల్ యొక్క ముఖ్య ప్రయోజన కంటిచూపును మెరుగుపరుస్తుంది. కంటిచూపును మెరుగుపచడంతో పాటు దీర్ఘకాలిక చూపును మెరుగుపరుస్తుంది.

**గుండె ఆరోగ్యానికి :** గుండెను ఆరోగ్యంగా ఉంచి, గుండె వ్యాధులు రాకుండా కాపాడుతుంది. యారెట్ గుండెకు సంబంధించిన వ్యాధులను దూరం చేస్తుంది. గుండెల్లో మంటగా ఉంటే క్యారెట్‌ను ఉడకబెట్టండి. దానిని చల్లార్చిన తర్వాత ఒక కప్పు రసంలో ఒక చెంచా తేనెను కలిపి సేవించండి. దీంతో గుండెల్లో మంటగా ఉంటే అది మటుమాయం అవుతుంది.

**దంత సంరక్షణకు:** క్యారెట్ల జ్యూస్ వల్లా, క్యారెట్‌ను పచ్చిగా అలాగే తినడం వల్లా నోటి అల్సర్ నివారణ సాధ్య మవుతుంది. క్యారెట్, టమోటా, బత్తాయి పండ్ల రసాలను సమపాళ్ళలో తీసుకుని రెండు నెలల పాటు క్రమం తప్పకుండా వాడి నట్లయితే, నోటి అల్సర్‌నున పూర్తిగా నివారించవచ్చు.


**వ్యాధినిరోధక శక్తి పెంపునకు:** క్యారెట్‌లో రక్తహీనతను పోగొట్టే గుణం ఉంది. రక్తహీనతకు కూడా క్యారెట్ దివ్య ఔషధంగా పనిచేస్తుంది. అధిక పోషక విలువలుండటం వల్ల క్యారెట్‌లో రోగ నిరోధక శక్తి కూడా అధికంగానే ఉంటుంది. ఇందులోని రోగ నిరోధకశక్తి వలన కఠినమైన మొండి రోగాలు, దీర్ఘ వ్యాధులకు సైతం చెక చెప్పవచ్చునం టున్నారు డాక్టర్లు.

# పరకడుపున లీటరు నీళ్లు తాగితే...?

**నేటి** ఆధునిక యుగంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, ప్రకృతిలో చోటుచేసుకున్న మార్పులతో పాటు పలు కారణాల వలన మనలను పలు రకాలైన అనారోగ్యాలు వెన్నంటే వుంటాయి. అయితే ఎటువంటి ఆరోగ్య సమస్యలలైనా ఆదిలోనే హరించే దివ్యౌషధం మంచి నీళ్లే అని స్పష్టంగా చెప్పవచ్చు. ప్రతి రోజు ఉదయం పూట లీటరు మంచి నీళ్లు తాగితే పలు రోగాలు మటుమాయమవుతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

కార్యాలయాల్లో ఉద్యోగస్తులు రోజుకు తొమ్మిది, పది గంటల పాటు ఒకే సీట్లో కూర్చుని పనిచేస్తుంటారు. అటువంటి వారి పొట్టలో మందం చేరి, జీర్ణశక్తి 0తగ్గిపోతుంది. వారు ప్రతి రోజు ఉదయాన్నే మంచి నీళ్లు తాగితే, ఆ నీళ్లు పొట్టను క్లీన్ చేయడమే కాకుండా జీర్ణ శక్తిని మెరుగుపరుస్తాయి.

ఉదయం పూట వ్యాయామం చేసే అలవాటు ఉన్న వాళ్లు చాలా ఎనర్జీ కోల్పోతుం టారు. అటువంటి వాళ్లకు ఒక లీటర్ మంచి నీళ్లు శరీరానికి ప్రొటీన్స్ బాగా అందేలా చూస్తాయి.



కోల్పోయిన ఎనర్జీని తిరిగి తెస్తాయి. అంతకాదండోయ్ రక్తంలోని మలినాలను తరిమికొడ తాయి. వాతావరణ కాలుష్యం కారణంగా పలువురి చర్మ డల్‌గా తయారవుతుంది. అటువంటి వారు క్రమం తప్పకుండా రోజు లీటరు నీళ్లు తాగితే చర్మ మెరిసిపోతుంది. మితి మీరి బరువు పెరిగిన వాళ్లు ప్రతి రోజు పరకడుపున మంచి నీళ్ల తాగితే బరువు అతి సులభంగా తగ్గిపోతారు. ముఖ్యంగా ఇటీవల అత్యధిక సంఖ్యలో పురుషులు ఎదుర్కునే సమస్య కిడ్నీలో రాళ్ల.

ఈ సమస్యకు అసలైన మందు మంచి నీళ్లే అని వైద్యు లు తెలుపుతున్నారు. రోజూ లీటర్ మంచి నీళ్లు తాగితే కిడ్నీలో రాళ్లు చేతులు. ఇంత టి మేలు చేసే మంచి నీళ్లను తాగడం ఎవరూ మరువకండి.

# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జూ్యా మీ=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.

**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది.

**బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.

**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.

**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్సన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరుస్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.



తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని కుటుంబ సమేతంగా కలుసుకుని వారి ద్వితీయ కుమార్తె డాక్టర్ దివ్య సౌజన్య, తిరుపతి రావు(ఐ ఆర్ ఎస్) ల వివాహ కార్యక్రమానికి హాజరై దంపతులను ఆశీర్వదించవలసిందిగా కోరిన యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు మరియు వైయస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం కుటుంబ సభ్యులు.

# ఏపీలో ఇప్పుడు సమస్యలు లేనివారు ఉన్నారా?

## : గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్‌లో ఈ నాలుగేళ్లలో ప్రతి ఒక్కరి జీవితం సమస్యల వలయంగానే మారిందని తెదేపా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంపై గంటా ట్విటర్ వేదికగా స్పందించారు. 'స్పందన'కు కాళ్లరిగేలా తిరిగినా ప్రయోజనం శూన్యం. ఏపీలో ఇప్పుడు సమస్యలు లేనివారు ఎవరైనా ఉన్నారా?అమరావతి రైతులు, జీతం కోసం ఎదురుచూసే ఉద్యోగులు, సాయం కోసం చూస్తున్న పేద రైతులు, పింఛన్ కోసం చూస్తున్న వారి సమస్యలు పరిష్కరిస్తారా? స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందా? వందల టోల్ ఫ్రీ నంబర్లు పెట్టినా.. ప్రజా సమస్యలతో టెలిఫోన్ జంక్షన్ బాక్సులు జామ్ కావాల్సిందే తప్ప సమస్యలకు పరిష్కారం లభించే పరిస్థితే లేదు" అని గంటా శ్రీనివాసరావు అన్నారు.

# జూన్ 8న జమ్మూలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ

- వైష్ణోదేవి యాత్రకు వెళ్లే భక్తులు దర్శించుకునే సదుపాయం
- టీటీడీ ధర్మకర్తల మండలి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి



జమ్మూ కాశ్మీర్ (విజయభాను న్యూస్) : జమ్మూలోని మజీన్ గ్రామంలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ జూన్ 8న నిర్వహిస్తామని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి తెలిపారు. జమ్మూలోని ఆలయంలో జరుగుతున్న పనులను మంగళవారం చైర్మన్ సుబ్బారెడ్డి పరిశీలిం చారు. జమ్మూ ప్రభుత్వం 62 ఎకరాల స్థలం కేటాయించిందని, రూ.30 కోట్ల వ్యయంతో శ్రీవారి ఆలయం, ఉప ఆలయాలు, పోటు ఇతర సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఈ ఆలయంలో జూన్ 3 నుంచి 8వ తేదీ వరకు విగ్రహప్రతిష్ట, మహాసంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. జూన్ 8న ఉదయం 10 నుంచి 11 గంటల వరకు మహాసంప్రోక్షణ, 12 గంటలకు భక్తులకు ఉచిత దర్శనం ప్రారంభమవుతుందని చెప్పారు. శ్రీ వైష్ణో దేవి ఆలయానికి వెళ్లే జమ్మూ - కాట్రా మార్గంలో ఈ ఆలయం ఉందని, భక్తులు శ్రీ బాలాజీ ఆశీస్సులు కూడా అందుకోవచ్చని అన్నారు. ఈ ఆలయం నగరానికి దూరంగా ఉందని, ఇక్కడ 24 గంటల పాటు శాశ్వత భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని జమ్మూ ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు.

ధర్మ ప్రచారంలో భాగంగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో ఆలయాల నిర్మిస్తున్నామని, ఇటీవల చెన్నై, విశాఖపట్నం భువనేశ్వర్ అమరావతి తదితర ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం పూర్తి చేశామన్నారు. త్వరలో ముంబైలో ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని, అదే విధంగా అహ్మదాబాద్, రాయపూర్ లో స్వామివారి ఆలయాల నిర్మాణానికి చర్యలు చేపడతామని చెప్పారు.




# జగనన్నకు చెబుదాం 1902 టోల్‌ఫ్రీ నెంబర్

- ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి ప్రారంభం - రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :**రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయం నుండి పాల్గొని జగనన్నకు చెబుదాం (1902 కు కాల్ చేయండి) కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి బటన్ నొక్కి ప్రారంభించారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున తో పాటు జిల్లా అధికారులు ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సంతృప్తి స్థాయిలో ప్రజా వినతుల పరిష్కారమే లక్ష్యంగా కొత్త కార్యక్రమమని, ప్రతి వినతి పరిష్కారం అయ్యే వరకూ ట్రాకింగ్ ఉంటుందన్నారు. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో మీకు ఎదురయ్యే మీ సమస్యలకు మరింత మెరుగైన, నాణ్యమైన పరిష్కారం చూపాలన్న తపనతో%--%జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రారంభించామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుకోవడంలో మీకు ఏమైనా ఇబ్బందులున్నా, వైఎస్సార్ పెన్షన్ కానుక అందుకోవడంలో ఏమైనా సమస్యలు ఉన్నా, రేషన్ కార్డు వంటివి పొందడంలో ఏమైనా అవాంతరాలు ఎదురైనా, రైతన్నలకైనా, అక్కచెల్లెమ్మలకైనా, అవ్వాతాతలకైనా, మరెవరికైనా ప్రభుత్వ సేవలు పొందడంలో ఏమైనా అవాంతరాలు ఎదురైనా,వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు అందుకోవడంలో ఏమైనా సమస్యలున్నా, రెవెన్యూ రికార్డులకు సంబంధించి ఏమైనా సమస్యలున్నా, ప్రభుత్వ సేవలకు సంబంధించి మరే ఇతర వ్యక్తిగత ఇబ్బందులున్నా మీ సమస్యను చెప్పేందుకు 1902 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు.

# విశాఖ పోర్టు నూతన చైర్మన్ గా డా.మధేయన్ అంగముత్తు బాధ్యతలు స్వీకరణ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం పోర్టు అథారిటీ నూతన చైర్మన్ గా డా మధేయాన్ అంగముత్తు, ఐఏఎస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. 2027 వరకూ ఆయన విశాఖపట్నం పోర్టు అధారిటీ చైర్మన్ గా కొనసాగుతారు. డా. అంగమత్తు 2002 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన అస్సాం మేఘాలయా క్యాడర్ అధికారి. విశాఖపట్నం పోర్టులో ఆయన జాయింట్ సెక్రటరీ స్థాయిలో చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తిస్తారు.

డా. మధేయాన్ అంగముత్తు, ఐఏఎస్ ప్రొఫైల్....

డా.మధేయాన్ అంగముత్తు తమిళనాడు రాష్ట్రంలోని ధర్మపురి జిల్లాకు చెందిన వారు. 2002 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన ఆయన అస్సాం మేఘాలయా కేడర్ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నుంచి హార్టి కల్చర్ స్పెషలైజేషన లో డాక్టరేట్ చేశారు. లుధియానాలోని పంజాబ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీలో హార్టికల్చర్ విభాగంలో మాస్టర్స్ డిగ్రీ చేశారు. కోయంబత్తూర్ లోని తమిళనాడు అగ్రికల్చరల్ యూనివర్శిటిలో డిగ్రీ చేశారు. మొదటగా ఆయన అస్సాం రాష్ట్రంలోని జోర్హాట్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పలు కీలక విభాగాల్లో ఆయనకు మంచి అనుభవం ఉంది. ఐఏఎస్ గా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే మౌలిక వసతుల కల్పన ప్రజాపయోగ కార్యక్రమాలను చురుకుగా నిర్వర్తించారు.

గౌహతి మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీకి వైస్ చైర్మన్ మరియు సిఈఓగా విధులు నిర్వర్తించారు. గౌహతి బయోటెక్ పార్క్ సీఈఓగా, గౌహతి స్మార్ట్ సిటి లిమిటెడ్ ఎండిగా, అస్సాం అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఇన్వెస్టిమెంట్ ప్రొగ్రామ్ కు ప్రాజెక్టు డైరెక్టర్ గా , అస్సాం ప్రణాలిగా మరియు అభివృద్ధి విభాగం సెక్రటరీగా

గౌహతి మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు.అస్సాం ప్రభుత్వంలో కమీషనర్ మరియు కార్యదర్శి హెూదాలో వెనకబడిన మరియు గిరిజనుల సంక్షేమ విభాగం, సాధారణ పరిపాలనా విభాగం, సెక్రటేరియట్ పరిపాలనా విభాగం, క్రీడలు మరియు యువజన సంక్షేమ విభాగంలలో బాధ్యతలు నిర్వర్తించారు. ఉత్తర అస్సాం డివిజన్ డివిజనల్ కమీషనర్ గా తేజ్ పూర్ లో విధులు నిర్వర్తించారు. భారత ప్రభుత్వం అధ్వర్యంలో వ్యవసాయ మరియు వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్ పోర్ట్ డెవలప్ మెంట్ అధారిటీ చైర్మన్ గా వ్యవహించారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, నగరాల్లో రవాణా సౌకర్యం, నీటి నిర్వహణ, పబ్లిక్ పాలసీ మేనేజ్ మెంట్, ఈగవర్నెన్స్ వంటి అనేక అంశాలలో డా. అంగముత్తు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు శిక్షణా కార్యక్రమాలకు హాజరయ్యారు.

# విశాఖలో ముఖ్యమంత్రి సందర్శించనున్న ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ నగరంలో ఈ నెల 11వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటించనున్నందున, రోడ్ల పై, ఫుట్ పాత్ల పై ఆక్రమణలు, బ్యానర్లు లేకుండా చర్యలు చేపట్టాలని, పారిశుధ్య పనులు, సెంటర్ మీడియన్లలో పిచ్చి మొక్కలను తీసివేసి అందంగా తీర్చిదిద్దాలని అధికారులను జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ ఆదేశించారు. మంగళవారం ఆయన ప్రధాన ఇంజనీర్ రవికృష్ణ రాజు, అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాసరావు, డాక్టర్ వి. సన్యాసిరావు, చీఫ్ సిటీ ప్లానర్ బి సురేష్ కుమార్ లతో కలసి ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను, రోడ్ల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, విశాఖ నగరంలో ఈ నెల 11వ తేదీన ముఖ్యమంత్రి పలు కార్యక్రమాలపై పర్యటించనున్నందున పి ఎం పాలెం క్రికెట్ స్టేడియం, ఆరిలోవ అపోలో హాస్పిటల్, బీచ్ రోడ్డు లోని సీ హ్యారియర్ మ్యూజియం, నేషనల్ హైవే రోడ్లు, ఎయిర్ పోర్ట్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.

అనధికా రికంగా ప్రదర్శించిన బ్యానర్లను తొలగించే ఏర్పాట్లను చేపట్టాలని సిసిపి కు ఆదేశించారు. రోడ్ల పై, రోడ్ల మధ్యలో గల సెంటర్ మీడియన్ లలో వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య పనులను నిత్యం పరిశీలించాలని అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావుకు, విద్యుత్ దీపాలను పరిశీలించాలని, జరుగుచున్న రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధాన ఇంజనీర్ రవికృష్ణ రాజుకు కమిషనర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతా లలో ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు పర్యటిస్తూ పరిశీలించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28 నుంచి జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు ప్రారంభం



గాజువాక (విజయభాను న్యూస్): ఈనెల 28 నుంచి 31 వరకు గాజువాక హైస్కూల్ ఆవరణలో జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు బొట్టశంకర్ మెమోరియల్ ట్రస్ట్ బాక్సింగ్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను మంగళవారం గాజువాక నియోజకవర్గ బిజెపి కన్వీనర్ నర్సింగరావు ఆవిష్కరించారు. ఈనెల 27న స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో మెన్, విమెన్ జూనియర్, సబ్ జూనియర్ విభాగాలలో ఎంపికలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బొట్టశంకర్ మెమోరియల్ ట్రస్ట్ బాక్సింగ్ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్

పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టయ్యారు. అవినీతి కేసులో ఇమ్రాన్‌ను ఇస్లామాబాద్ కోర్టు ప్రాంగణం వద్ద భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక మీడియా తెలిపింది. అయితే, ఇమ్రాన్ అరెస్టును పీటీఐ పార్టీ లాయర్లు అడ్డుకున్నారు. ఘర్షణలో లాయర్లకు గాయాలయ్యాయి. అయితే, ఇమ్రాన్‌ను ప్రభుత్వం వేధిస్తోందని లాయర్లు ఆరోపించారు. అరెస్టు సమయంలో కోర్టు వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కోర్టు వెలుపల భారీ సంఖ్యలో భద్రతా బలగాలను మోహరించారు. అరెస్టు అనంతరం ఇమ్రాన్‌ను పాక్ సైన్యం రహస్య ప్రాంతానికి తరలించింది.

మార్చి 7న ఇమ్రాన్ అరెస్టుకు ఇస్లామాబాద్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఇమ్రాన్‌పై 85పైగా కేసులున్నాయి. ఇక ఇమ్రాన్ పాక్ ప్రధానిగా 2018 ఆగస్టు నుంచి 2022 ఏప్రిల్ వరకు ప్రధానిగా కొనసాగారు. అయితే, తనను హత్య చేసేందుకు కుట్ర జరుగుతోందని ఇమ్రాన్ గతంలో ఆరోపించారు. ఇమ్రాన్ అరెస్టును నిరసిస్తూ పాక్ అంతా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పీటీఐ పార్టీ పులుపునిచ్చిందంటూ ఆ పార్టీ నేత అజర్ మశ్వాని ట్వీట్ చేశారు. ఈ ఇస్లామాబాద్ కోర్టు ఆవరణలో ఇమ్రాన్ న్యాయవాది తీవ్రంగా గాయపడ్డాడని పేర్కొంటూ చొక్కాపై రక్తపు మరకలతో ఉన్న వ్యక్తి వీడియోను పీటీఐ ట్వీట్ చేసింది. ప్రజాస్వామ్యానికి, పాక్‌కు ఇదో చీకటి రోజని అంటూ ట్వీట్ చేసింది

# రొనాల్డో బాటలో మెస్సీ..

## సౌదీ అరేబియా క్లబ్‌తో భారీ ఒప్పందం..?

అర్జెంటీనాకు వరల్డ్ కప్ అందించిన లియోనల్ మెస్సీకి ఎంత క్రేజ్ ఉందో తెలిసిందే. ఈ ఫుట్‌బాల్ మాంత్రికుడితో కాంట్రాక్టు కుదుర్చుకునేందుకు క్లబ్స్ పోటీ పడుతుంటాయి. అయితే.. మెస్సీ మాత్రం పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో ను అనుసరిస్తున్నాడు. అవును.. ఈ సీజన్‌లో అతను కొత్త క్లబ్‌కు ఆడనున్నాడని సమాచరం. సౌదీ అరేబియాకు చెందిన క్లబ్‌తో ఈ స్టార్ ఆటగాడు ఒప్పందం చేసుకున్నాడనే వార్తలు వినిపిస్తున్నాయి. సౌదీ ఫుట్‌బాల్ క్లబ్, మెస్సీ మధ్య కాంట్రాక్టు కుదిరిందని అతడి సన్నిహితులు ఏజెన్సే ఫ్రాన్స్ ప్రెస్(ఏఎఫ్‌పి) వార్తా సంస్థతో చెప్పారు. అదే నిజమైతే మెస్సీ ఏడాదికి రూ. 3,300 కోట్లు సంపాదించనున్నాడు. ప్రస్తుతం మెస్సీ జర్మనీకి చెందిన పీఎస్‌జీ క్లబ్ తరఫున ఆడుతున్నాడు. ఈ ఏడాది జూన్ 30 అతడి కాంట్రాక్ట్ ముగియనుంది. దాంతో, ఈసారి కొత్త క్లబ్‌కు ఆడాలని మెస్సీ అనుకుంటున్నాడట.

ఖతర్‌లో వరల్డ్ కప్ ట్రోఫీని ముద్దాడుతున్న మెస్సీ

కల నిజమైన వేళ

ఫిఫా వరల్డ్ కప్ తర్వాత సౌదీకి చెందిన అల్ నస్రీ క్లబ్‌తో రొనాల్డో భారీ అగ్రిమెంటు చేసుకున్నాడు. రెండున్నరేళ్ల పాటు అతను అల్ నస్రీకి ఆడనున్నాడు. దాంతో, ఏడాదికి అతడు రూ. 1,760 కోట్లు ఆర్జించనున్నాడు. ఖతర్ జరిగిన వరల్డ్ కప్‌లో మెస్సీ అద్భుతంగా రాణించాడు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com